


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం, అక్టోబరు 31, 2022

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-



కుప్పకూలిన తీగల వంతెన

# 91 మంది జల సమాధి

## మృతుల సంఖ్య మరింత పెరిగే ప్రమాదం

19వ శతాబ్దంలో కట్టిన తీగల వంతెన.. మరమ్మతుల కోసం మార్చి నుంచి మూత

అనుమతుల్లేకుండా 26న పునరుద్ధరణ.. నాలుగు రోజుల్లోనే కూలిపోయిన వైనం

**ప్రమాద సమయంలో బ్రిడ్జిపై 500 మంది!**

**మృతుల కుటుంబాలకు రాష్ట్రం 4 లక్షలు, కేంద్ర ప్రభుత్వం 2 లక్షల పరిహారం**

**100 మందికిపైగా గల్లంతు గుజరాత్‌లోని మోర్బీలో విషాదం**

గుజరాత్‌లోని మోర్బీలో పెను విషాదం జరిగింది. అక్కడి మచ్చు నదిపై వందేళ్ల క్రితం ఎప్పుడో బ్రిటిషర్ల కాలంలో కట్టిన బ్రిడ్జి ఆదివారం సాయంత్రం 6.42 గంటలకు కూలిపోవడంతో 91 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 100 మందికిపైగా గల్లంతయ్యారు. ఈత వచ్చినవారు - మిగతా 2వ పేజీలో

ఆదివారం సాయంత్రం.. ఆపై ఛర్ పూజ సంబరాలు.. ఆహ్లాదం కోసం కొందరు, ఛర్‌పూజ వేడుకల కోసం మరికొందరు.. ఇలా 500 మందికిపైగా ప్రజలు వందేళ్లనాటి ఆ తీగల వంతెనపైకి వచ్చారు! వారంతా ఎవరి హడావుడిలో వారు ఉండగా.. ఒక్కసారిగా కుప్పకూలిపోయిందా బ్రిడ్జి! అంతే.. దానిపై ఉన్నవారంతా జర్రున నదిలోకి జారిపోవడం ప్రారంభించారు. వంతెన కూలిన వైపు ఉన్నవారంతా ఏంజరుగుతోందో అర్థమయ్యేలోపే నదిలో పడిపోయారు. రెండోవైపు ఉన్నవారు మాత్రం చేతికి అందిన తీగలు, వస్తువులు పట్టుకుని జారిపోకుండా ఆపుకోగలిగారు. ఈ ప్రమాదంలో 91 మంది దుర్మరణంపాలయ్యారు. నదిలో గల్లంతైనవారి కోసం గజ ఈతగాళ్లు గాలిస్తున్నారు. గుజరాత్‌లోని మోర్బీలో ఆదివారం సాయంత్రం జరిగిందీ విషాదం. చనిపోయిన, గల్లంతైనవారిలో అత్యధికులు మహిళలు, చిన్నారులే. స్థానికులు కొందరిని కాపాడి ఆస్పత్రులకు తరలించారు.

## కమలంలో జోరుగా చేరికలు.. సరే ! చేరిన వారి వల్ల ప్రయోజనం ఎంత?

**ఆర్థిక లబ్ధి కోసమే పార్టీలో చేరుతున్న నేతలు, స్థానిక ప్రజా ప్రతినిధులు**

**ఇప్పటివరకు ఇచ్చిన హామీలను పట్టించుకోని బిజెపి అభ్యర్థి**

**రేపు... మాపు అని కాలం వెళ్లదీస్తున్న ద్వితీయ శ్రేణి నేతలు**

( గొల్లూరి గణేష్ సాగర్ )

యాదాద్రి, వార్త మిర్రర్ ప్రతి నిధి

మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా భారతీయ జనతా పార్టీ (బీజేపీ )లో సంస్థాన్ నారాయణ పురానికి చెందిన కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులు పెద్ద ఎత్తున చేరారు. వీరి చేరిక వల్ల పార్టీకి చేకూరే ప్రయోజనం ఎంత? అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. కాంగ్రెస్, టిఆర్ఎస్ ల నుంచి స్థానిక నాయకులతోపాటు, స్థానిక ప్రజా ప్రతినిధులను కూడా కమలం గూటికి చేర్చడంలో ఆ పార్టీకి చెందిన స్థానిక నాయకులు కీలక పాత్ర పోషించారు. అయితే, ఇతర పార్టీల నుంచి బిజెపిలో చేరిన వారికి ఆర్థిక లబ్ధి చేకూరుస్తామని హామీని సదరు నేతలు ఇచ్చినట్లుగా తెలుస్తోంది. స్థానిక బిజెపి నేతల ప్రోద్బలంతో కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీలను వీడి బిజెపిలో ముఖ్య నేతల సమక్షంలో చేరిన వారికి ఇప్పటివరకు ఆర్థిక సహాయం అందిన దాఖలాలు లేవన్న వాదనలు వినిపిస్తున్నాయి. దీనితో తమ పరిస్థితి రెంటికి చెడ్డ రేవడిగా మారిందని, బిజెపిలో చేరిన సంస్థాన్ నారాయణ పురానికి చెందిన కాంగ్రెస్, టిఆర్ఎస్ నేతలు వాపోతున్నారు. తమకు ఏదో ఆర్థిక లబ్ధి చే కురుతుందన్న ఆశతో బిజెపిలో చేరామని, అయితే తమను బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, పార్టీ నాయకులు పట్టించుకోవడమే లేదని తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. దీనితో ఆర్థిక హామీలతో బీజేపీ లో చేరిన ప్రజాప్రతినిధులను, ఇతర పార్టీల నాయకులలో నిరుత్సాహం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. బిజెపిలో చేరిన నేతలు ఇలాగే పని చేస్తే మునుగోడు ఉపఎన్నికలో కారు స్పీడు ఆపడం కష్టమేనని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. ఇతర పార్టీలకు చెందిన వారిని పార్టీ లో చేర్చుకోవడంలో రాజగోపాల్ రెడ్డి దిట్ట అని, కానీ చేరిన తరువాత వారిని ఆయన పూర్తిగా విస్మరిస్తారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. సంస్థాన్ నారాయణపురం లో కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీలను బిజెపిలో చేరిన ప్రతి నాయకుడు నిరాశతోనే కనిపిస్తు ఉండడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తుంది. పార్టీలో చేరడానికి ఇస్తామని చెప్పి ఇచ్చింది లేదని, పార్టీలో చేరిన వానికి పట్టించుకున్నది లేదని... మరి మునుగోడు లో కమలం వికాసం ఎలా సాధ్యమని ప్రశ్నిస్తున్నారు.!నాయకులకు కండువాలు కప్పినప్పుడు నా ఉత్సాహం. తర్వాత నాయకుల నిరుత్సాహం . చేరిన వారితో కలిసికట్టుగా పని చేస్తారా ఓటర్లను ప్రభావితం చేస్తారా. అన్నదే సందేహం



## వడ్లు కొనడం చేతకాదు కానీ.. ఎమ్మెల్యేలను కొంటారా?

వందల కోట్లు సంచుల్లో పెట్టుకొని వస్తారా?..

ప్రభుత్వాలను కూలగొట్టే అరాచకం ఎందుకు?

మోదీ అండదండలు లేకుండా బ్రోకర్లు వచ్చారా?

టీవీల్లో చూసింది కొంతే.. దొరికినోళ్లది చాలా ఉంది

త్వరలో ఢిల్లీ పీఠం దుమ్మురేపే పరిస్థితి వస్తుంది

ఎమ్మెల్యేల కొనుగోలు వెనుక ఎవరున్నారో తేలాలి

మోదీ.. రెండుసార్లు ప్రధాని అయ్యావు ఇంకేం కావాలి?

**చండూరు సభలో నిప్పులు చెరిగిన సీఎం కేసీఆర్**

టీఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలుకు జరిగిన ప్రయత్నాలపై ఆ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్.. బీజేపీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రైతులు పండించిన వడ్లను కొనాలని ఢిల్లీ దాకా వెళ్లి మొత్తుకున్నా కొనడానికి చేతకాని వారు.. వందల కోట్ల రూపాయలు సంచుల్లో పట్టుకొని ఎమ్మెల్యేలను కొనేందుకు వస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంతకన్నా సిగ్గుమాలిన పని ఇంకొకటి ఉంటుందా? అంటూ మండిపడ్డారు. ఆదివారం మునుగోడు ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా చండూరు మండలం బంగారుగడ్డలో టీఆర్ఎస్ నిర్వహించిన బహిరంగ సభలో బీజేపీ నాయకత్వంపై, ప్రధాని మోదీపై నిప్పులు చెరిగారు. కేసీఆర్ మాట్లాడుతూ, "బీజేపీ నేతలు ఎందుకు చెలరేగుతున్నారు? వందల కోట్ల రూపాయల అక్రమ ధనం తెచ్చి ఎమ్మెల్యేలను సంతలో పశువుల్లాగా కొని, ప్రభుత్వాలను కూలగొట్టే అరాచక వ్యవస్థను ఎందుకు తెచ్చారు? ఇది మంచిదా? నరేంద్రమోదీ నీకింకా ఏం కావాలి? ఈ దేశంలో ప్రధానమంత్రి పదవిని మించిన పదవి లేదు కదా? ఒక్కసారి కాదు..

- మిగతా 2వ పేజీలో

## హామీలు సరే... అమలు ఎప్పుడూ కమలాకరా?

**మధ్యాహ్న భోజన బియ్యం మార్చలేని మంత్రి...**

**ఎన్నికల హామీలను ఏమి నెరవేరుస్తాడు అంటున్న "సంస్థా న్ " ప్రజలు**

**ప్రతి కుల సంఘానికి కమ్యూనిటీ హాల్...**

**కమ్యూనిటీ హాల్ ఉంటే అదనపు గదుల నిర్మాణమని హామీ ఇచ్చిన గంగుల**



వార్త మిర్రర్ ప్రతినిధి, యాదాద్రి : కుల సంఘాల వారీగా సంస్థాన్ నారాయణపురం పట్టణ టిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ ఎన్నో హామీలు ఇచ్చారని, అవి నెరవేర్చేది ఎప్పుడు అంటూ కుల సంఘాల ప్రతినిధులు ప్రశ్నిస్తున్నారు. ప్రతి కుల సంఘ ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించిన అధికార పార్టీ నేతలు, ముఖ్యఅతిథిగా గంగుల కమలాకర్ ను ఆహ్వానించారు. కుల సంఘాల ఆత్మీయ సమ్మేళనాలకు హాజరైన మంత్రి కూడా, తానేమీ తక్కువ తినలేదన్నట్లుగా ప్రతి కుల సంఘానికి హామీల వర్షాన్ని గుప్పించారు. గౌడ సంఘ ఆత్మీయ సమ్మేళనంలో కుల సంఘ భవన నిర్మాణంతో పాటు, 5 ఎకరాలలో తాటివనం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. గౌడ కులస్తులంతా ఏకతాటి పైకి వచ్చి మునుగోడు టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. అయితే, కుల సంఘ భవన నిర్మాణానికి నిధులు కానీ, 5 ఎకరాలలో తాటి వనం అభివృద్ధికి చర్యలు తీసుకునే దిశగా ఒక్క అడుగు కూడా ముందుకు పడకపోవడం గౌడన్నలను అసంతృప్తికి గురిచేస్తుంది. ముదిరాజ్ కులస్తుల ఆత్మీయ సమ్మేళనంలో కుల సంఘ భవనానికి ప్రహరీ గోడ నిర్మాణానికి మంత్రి ఇచ్చిన హామీ ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని ముదిరాజులు వాపోతుండగా, బోయ కులస్తులకు స్మశాన వాటిక నిర్మాణానికి హామీ ఇచ్చిన అమాత్యులు ఆ దిశగా ఎటువంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవంటున్నారు. మత్స్యకారులకు 30 లక్షల రూపాయలతో కుల సంఘ భవనాన్ని నిర్మిస్తామని హామీ ఇచ్చిన మంత్రి, కేవలం ఒక్క లక్ష రూపాయలను వారికి అందజేసి చేతులు దులుపుకున్నట్లు తెలుస్తోంది. ఇక, మాల కులస్తులను మచ్చిగా చేసుకోవడానికి సంస్థాన్ నారాయణపురం లో ప్రస్తుతం ఉన్న అంబేద్కర్ విగ్రహం స్థానం లో , కాంస్య విగ్రహం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని చెప్పినట్లు సమాచారం. ఇలా... ప్రతి కుల సంఘానికి ఏదో ఒక హామీ ఇచ్చిన మంత్రి గంగుల కమలాకర్, ఎన్నికల ప్రచార గడువు ముగుస్తున్నప్పటికీ కుల సంఘాల వారికి ఇచ్చిన హామీలు నెరవేర్చే దిశగా చర్యలు తీసుకోకపోవడంతో... ఎన్నికలు ముగిశాక మంత్రి దర్శనం తమకు ఎక్కడ లభిస్తుందని, తమకిచ్చిన హామీలను ఆయన ఎక్కడ నెరవేరుస్తారంటూ ప్రశ్నిస్తున్నారు. ఈ దెబ్బకు, మంత్రి నిర్వహించిన కుల సంఘ ఆత్మీయ సమ్మేళనాలన్నీ బూమ రాంగ్ అయ్యే పరిస్థితి నెలకొందని టిఆర్ఎస్ నేతలే మదన పడుతున్నారు.

### బియ్యాన్ని మార్చేందుకు చర్యలు తీసుకోని మంత్రి

సంస్తాన్ నారాయణపూర్ ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకానికి సరఫరా చేస్తున్న బియ్యంలో పురుగులు మట్టి పెళ్ళలు వస్తున్నాయని, సన్న బియ్యం సరఫరా చేయవలసిందిగా మధ్యాహ్న భోజన వర్కర్లు మంత్రి ని కలిసి వినపత్రం అందజేశారు. మీకు సన్న బియ్యం అందజేస్తానని హామీ ఇచ్చిన మంత్రి, ఇప్పటివరకు సన్న బియ్యం సరఫరాకు చర్యలు తీసుకోలేదని విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. సన్న బియ్యం సరఫరా అనేది పౌరసరఫరాల శాఖ కు సంబంధించిన వ్యవహారమేనని, ఆ శాఖను మంత్రి కమలాకరే నిర్వహిస్తున్నారంటున్నారు .. ఆయనే పరిధిలోని పనినే చేయలేకపోతే, ఇక కుల సంఘాలకు ఇచ్చిన హామీలు ఎలా నెరవేరుస్తారని గ్రామ ప్రజలు సందేహాన్ని వ్యక్తం చేస్తున్నారు.



## రాజగోపాల్‌రెడ్డి విజయాన్ని ఎవరు ఆపలేరు

**బిజెపి అధికారంలోకి వస్తే సగరుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు**

**హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్**

( వార్త మిర్రర్ ప్రతినిధి) : మునుగోడు ఉపఎన్నికలో బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విజయాన్ని ఏ శక్తులు అడ్డుకోలేవని హుజురాబాద్ శాసనసభ్యుడు, మాజీ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో బిజెపి నాయకుడు రాసాల వెంకటేష్ సాగర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సగరుల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ... మునుగోడు ఉప ఎన్నిక రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికని, ప్రజలంతా ఆలోచించి ఓటు వేయాలని కోరారు. టిఆర్ఎస్ అవినీతి, కుటుంబ పాలనకు వ్యతిరేకంగా ఉప ఎన్నికలలో రాజగోపాల్ రెడ్డిని గెలిపించాలని కోరారు. రానున్న ఎన్నికలలో బిజెపి అధికారంలోకి వస్తుందని, సగరుల అభివృద్ధి కోసం సమగ్ర ప్రణాళిక రూపొందించి అమలు చేయడం జరుగుతుందని ఈటల రాజేందర్ తెలిపారు. ప్రభుత్వ కాంట్రాక్టు పనులలో సగరులకు ప్రత్యేకంగా కేటాయించడానికి బీజేపీ ప్రభుత్వ హయాంలో చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. మునుగోడు ఉప ఎన్నికలో సగరులంతా, బిజెపి అభ్యర్థి గెలుపు కోసం పనిచేయాలని కోరారు. సగర సంఘం నాయకుడు, బిజెపి సీనియర్ నేత రాసాల వెంకటేష్ సాగర్ మాట్లాడుతూ ఇప్పటివరకు అన్ని పార్టీలు, ప్రభుత్వాలు సగరుల సంక్షేమాన్ని విస్మరించాయని, ఈటల రాజేందర్ ఇచ్చిన హామీతో సగరులమంతా బిజెపి గెలుపు కోసం శాయశక్తుల కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాకారం వెంకటేష్ సాగర్, నేర్లకంటి లావణ్య సాగర్, నేర్లకంటి నాగరాజు సాగర్, బాకారం నాగరాజు సాగర్, బాకారం గణేష్ సాగర్, దోసర్ల ఆంజనేయులు సాగర్, రాసాల నరేష్ సాగర్, గొల్లూరి మహేష్ సాగర్, రాసాల కాంత్ సాగర్, ధనరాజ్, రాసాల యాదయ్య సాగర్ తదితరులు పాల్గొన్నారు.

రేపటి సంచికలో..

"సంస్తాన్ "లో దళిత బంధు కు అర్హులే లేరా?

1000 కుటుంబాలు ఉంటే ఒక్కరికి దళిత బంధు ఇవ్వరా?

## అప్పుడే గజగజ!

సీజన్ పూర్తిగా రానే లేదు.. వణుకొచ్చేస్తోంది. రాత్రి వేళ బండి మీద వెళ్లాలంటే భయమేస్తోంది. వేన్నీళ్లు లేకుండా స్నానం చేయనని శరీరం మొండికేస్తోంది.. నిండుగా రగ్గు కప్పుకొని ముసుగు తన్ని పడుకోవాలనిస్తోంది.. ఉదయాన్నే లేవాలంటే బద్ధకంగా ఉంటోంది.. చలి పులి ముందే కత్తిదూస్తోంది. సహజంగా ఏటా నవంబరు మధ్య నుంచి కనిపించే చలి తీవ్రత.. ఈ ఏడాది ఇప్పుడే అనుభవంలోకి వస్తోంది. వాస్తవానికి పది రోజుల నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొంది. రాజధాని హైదరాబాద్‌లో దీపావళికి ముందే కనిష్ఠ ఉష్ణోగ్రతలు పడిపోయాయి. అక్టోబరులో గత 54 ఏళ్లలో ఎన్నడూ లేనంత తక్కువ స్థాయిలో నమోదయ్యాయి. 1968 అక్టోబరు 26న నగరంలో 11.7 డిగ్రీ ల రాత్రి ఉష్ణోగ్రత నమోదు కాగా.. ఆ తర్వాత అత్యంత తక్కువగా ఈ నెల 24వ తేదీన 14.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఈ నెల మూడో వారం వరకు హైదరాబాద్‌లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణంగానే ఉన్నాయి. అనంతరం ఒక్కసారిగా పడిపోసాగాయి. 22న 19.3 డిగ్రీల ఉష్ణోగ్రత ఉండగా.. మరుసటి రోజుకు 16.3కు తగ్గింది. ఆ వెంటనే దీపావళి నాడు 14.9గా నమోదైంది. 25వ తేదీన స్వల్పంగా పెరిగి 15.4కు చేరింది. 26న మళ్లీ 15.1 డిగ్రీలు పడిపోయింది. ఆదివారం ఉదయం మళ్లీ 15.4 డిగ్రీల మేర నమోదైంది. ఇది సాధారణం కంటే 4 డిగ్రీలు తక్కువ. రాజేంద్రనగర్‌లో అత్యల్పంగా 13.8 డిగ్రీలుంది.

### జిల్లాల్లోనూ జిల్‌జిల్

సీజన్ పూర్తిగా రానే లేదు.. వణుకొచ్చేస్తోంది. రాత్రి వేళ బండి మీద వెళ్లాలంటే భయమేస్తోంది. వేన్నీళ్లు లేకుండా స్నానం చేయనని శరీరం మొండికేస్తోంది.. నిండుగా రగ్గు కప్పుకొని ముసుగు తన్ని పడుకోవాలనిస్తోంది.. ఉదయాన్నే లేవాలంటే బద్ధకంగా ఉంటోంది.. చలి పులి ముందే కత్తిదూస్తోంది. హైదరాబాద్‌లో 15 డిగ్రీలకు అటుఇటుగా ఉంటున్న కనిష్ఠ ఉష్ణోగ్రత జిల్లాల్లో మరింత తక్కువగా నమోదవుతోంది. ఆదివారం వికారాబాద్ జిల్లా బంట్వారంలో 10.8 డిగ్రీలు, రంగారెడ్డి జిల్లా తాళ్లపల్లిలో 12.2 డిగ్రీలకు తగ్గడం గమనార్హం. ఇక ఏటా అత్యల్ప ఉష్ణోగ్రతలకు పేరుగాంచిన ఆదిలాబాద్ జిల్లాలో 13.3 డిగ్రీలు ఉంటోంది. కామారెడ్డి జిల్లాలో 15.2 డిగ్రీలుంది. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో రాత్రి 7 గంటలకే చలి మంటలు కాచుకుంటున్నారు. ఉదయం 8 గంటల వరకు ప్రజలు బయటకు రావడం లేదు. ఆసిఫాబాద్‌లో కనిష్ఠ ఉష్ణోగ్రత 13 డిగ్రీలు, ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్లో 15 డిగ్రీలుంది. రాత్రి ఉష్ణోగ్రతలు ఎన్నడూ లేనంతగా పడిపోతుంటే.. పగటివేళ భానుడు మాత్రం 30డిగ్రీలకు తగ్గేదేలే అంటున్నాడు. ఆసిఫాబాద్, ఉమ్మడి ఖమ్మం, నల్లగొండ మరికొన్ని జిల్లాల్లో పగటి ఉష్ణోగ్రత 30పైనే ఉంటోంది. సాయంత్రం 6 తర్వాత వాతావరణం పూర్తిగా మారిపోతోంది.



## 91 మంది జల సమాధి

(మొదటి పేజీ తరువాయి)

మాత్రం ఆ చీకట్లోనే.. ప్రాణాలు అరచేత పెట్టుకుని ఈదుకుంటూ ఒడ్డుకు చేరుకున్నారు. బ్రిడ్జి కూలే సమయానికి దానిపై 500 మందికిపైగా ప్రజలు ఉన్నట్టు సమాచారం. 230 మీటర్ల పొడవుండే ఈ తీగల వంతెన చాలా పాతది కావడంతో తరచుగా మరమ్మతులు చేయాల్సి వస్తోంది. ఇదే క్రమంలో ఆరునెలల క్రితం దీన్ని మూసివేసి మరమ్మతులు నిర్వహించారు. గుజరాతీల ఉగాది సందర్భంగా అక్టోబరు 26న పునరుద్ధరించి.. మళ్లీ ప్రజల రాకపోకలకు అనుమతిచ్చారు. ఆరునెలల తర్వాత తెరవడం, ఆదివారం కావడంతో ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. ఈ ప్రమాదం జరగడానికి ముందు.. పగటి సమయంలో తీసిన పలు వీడియోల్లో ఆ బ్రిడ్జి ప్రమాదకర రీతిలో ఊగడం కనిపించింది. సమయం గడిచేకొద్దీ బ్రిడ్జిపైకి వచ్చే ప్రజల సంఖ్య ఎక్కువ కావడమో.. మరమ్మతుల్లో లోపమో.. కారణమేదైనాగానీ కుప్పకూలిపోయింది. స్థానికులు.. నదిలో పడిపోయిన కొందరిని కాపాడి సమీప ఆస్పత్రులకు తరలించారు. ప్రమాదం సంగతి తెలియగానే రాష్ట్ర విపత్తు సహాయక దళాలు, అగ్నిమాపక దళ సిబ్బంది అక్కడికి చేరుకుని గాలింపు చర్యలు చేపట్టారు. మరోవైపు 3 ప్లాటూన్ల ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది, భారత నౌకా, వైమానిక దళ, ఆర్మీ సిబ్బంది అక్కడికి చేరుకుని సహాయకచర్యల్లో పాల్గొన్నారు. వీరంతా కలిసి దాదాపు 150 మంది ప్రాణాలు కాపాడినట్టు సమాచారం. చీకటి కారణంగా సహాయకచర్యలకు అంతరాయం కలుగుతోంది. ఈ దుర్ఘటన గురించి తెలియగానే గుజరాత్ హోం మంత్రి హర్ష్ సంఘ్వీ ఘటనాస్థలికి చేరుకున్నారు. ఈ బ్రిడ్జి మరమ్మతులన్నీ పూర్తి చేసి కిందటివారమే పునరుద్ధరించామని, ఇంతలోనే ఇలా జరగడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని... దీనికి బాధ్యత తామే తీసుకుంటున్నామని గుజరాత్ మంత్రి బ్రిజేష్ మిశ్రా అన్నారు. ప్రధాని నరేంద్రమోదీ, హోంమంత్రి అమిత్‌షాలు ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌తో మాట్లాడి పరిస్థితి సమీక్షించారు. ఈ ప్రమాదంపై విచారణకు ఐదుగురు సభ్యుల కమిటీని నియమించారు.

### పరిహారం.. 4 లక్షలు

ప్రధాని నరేంద్రమోదీ మోర్బీ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రెస్క్యూ ఆపరేషన్ జరుగుతోందని, బాధితులకు అండగా ఉంటామని ట్వీట్ చేశారు. మృతుల కుటుంబాలకు ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుంచి రూ.2లక్షలు పరిహారం ఇవ్వనున్నట్టు పీఎంవో తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.4 లక్షలు, గాయపడ్డవారికి రూ.50 వేలు పరిహారం ఇస్తామని ముఖ్యమంత్రి భూపేంద్రపటేల్ ప్రకటించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కూడా ఈ ప్రమాదంపై విచారం వ్యక్తం చేశారు.

### మరమ్మతు సంస్థ నిర్లక్ష్యమే కారణమా

ఈ బ్రిడ్జికి ఏ సమస్య వచ్చినా మరమ్మతు చేసే కాంట్రాక్టును గుజరాత్ ప్రభుత్వం పదిహేనేళ్లకుగాను ఒరేవా కంపెనీకి ఇచ్చింది. ఆ సంస్థ ఈ ఏడాది మార్చి నుంచి బ్రిడ్జిపై రాకపోకలను నిలిపివేసి మరమ్మతులు చేసిం ది. అనంతరం.. అధికారుల తనిఖీలు లేకుండానే ప్రజల రాకపోకలకు అనుమతిచ్చేసింది. బ్రిడ్జిపైకి వెళ్లడానికి రూ.12, రూ.17 టికెట్లు కూడా పెట్టింది. నిబంధనల ప్రకారం మరమ్మతులు పూర్తయ్యాక మున్సిపల్ అధికారులు తనిఖీ చేసి అది ఎంత బరువును తట్టుకోగలదనే సర్టిఫికెట్ ఇవ్వాల్సి ఉంటుందని చెప్పారు. ప్రమాదానికి కారణమైన ప్రతి ఒక్కరిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

### 142 ఏళ్ల నాటి వంతెన

'ఇంజనీరింగ్ అద్భుతం'గా గుజరాతీలు సగర్వంగా చెప్పుకొనే ఈ బ్రిడ్జి 142 ఏళ్ల నాటిది. గుజరాత్‌లోని మహాప్రభుజి–సమకాంత ప్రాంతాలను కలిపే ఈ బ్రిడ్జిని.. 1879 ఫిబ్రవరి 20న నాటి బొంబాయి గవర్నర్ రిచర్డ్ టెంపుల్ ప్రారంభించారు. ఈ వంతెన నిర్మాణానికి అవసరమైన మెటీరియల్ మొత్తాన్నీ ఇంగ్లండ్ నుంచే తెప్పించి నిర్మించారు. ఆ రోజుల్లో దీని నిర్మాణానికి అయిన ఖర్చు దాదాపుగా రూ.3.5 లక్షలు. అయితే, 2001లో వచ్చిన భూకంపానికి ఈ బ్రిడ్జి తీవ్రంగా దెబ్బతింది. అప్పట్నుంచీ తరచూ మరమ్మతులకు గురవుతోంది

# వడ్లు కొనడం చేతకాదు కానీ..
# ఎమ్మెల్యేలను కొంటారా?

(మొదటి పేజీ తరువాయి)

రెండుసార్లు నీకు అవకాశం వచ్చింది కదా? ఇంకా ఎందుకు ఈ కిరాతకం? ఎందుకు ఈ దుర్మార్గం? ఇది సమాజానికి ఏ రకంగా మంచిది? ఎందుకు ఇలాంటి చర్యలను ప్రోత్సహిస్తున్నారు?" అంటూ ధ్వజమెత్తారు. మోదీ అండదండలు లేకుండానే ఆర్ఎసఎసలో ప్రముఖ పాత్ర వహించే వ్యక్తులు హైదరాబాద్‌కు వచ్చారా? దుర్మార్గమైన పనిచేయటానికి బ్రోకర్లు ఎలా వచ్చారు? ఎక్కడినుంచి వచ్చారు? వారు ఆఫర్ చేసిన వందల కోట్ల రూపాయలు ఎవరు ఇచ్చారు? ఎక్కడి నుంచి వచ్చాయి? అని కేసీఆర్ ప్రశ్నించారు. దీనిపై విచారణ జరగాలని, దీని వెనుక ఉన్నవాళ్లు ఒక్క క్షణం కూడా పదవిలో ఉండటానికి అర్హులు కాదని అన్నారు.

### తలమాసినోడు ప్రమాణం అంటుండు..

"ఎవడో ఒకడు తలమాసినోడు.. తడిబట్టలతో వచ్చి ప్రమాణం చేస్తవా? అంటడు. ఇంకొకడు పొడిబట్టలతోప్రమాణం చేస్తవా అంటడు. ఇది రాజకీయమా? ఢిల్లీ నుంచి వచ్చిరి. దొంగతనంగా ఎమ్మెల్యేలను కొనే ప్రయత్నం చేసిరి. ఇప్పుడు జైల్లనే ఉండిరి. మన తెలంగాణ ఆత్మగౌరవాన్ని కొందామని, రూ.100 కోట్లు ఇస్తామని, పార్టీ వదిలిపెట్టి రావాలని నలుగురు ఎమ్మెల్యేలకు ఆశచూపారు. మనోళ్లు వాళ్లను ఎడమకాలి చెప్పుతో కొట్టి రాజకీయం అంటే అమ్ముడుపోవటం కాదురా! మేం అంగట్లో సరుకులం కాదు.. మేం తెలంగాణ బిడ్డలం అని తెలంగాణ ఆత్మగౌరవ బావుటాను హిమాలయ పర్వతమంత ఎత్తుకు ఎత్తారు" అని సీఎం కేసీఆర్ అన్నారు. తాను రాజ్యాంగబద్ధమైన సీఎం పదవిలో ఉన్నందున దీనిపై ఎక్కువగా మాట్లాడనని, కేసు న్యాయస్థానాల్లో ఉందని, తొందర్లోనే తేలుతుందని చెప్పారు. అయితే సూచనప్రాయంగా చెబుతున్నానని, టీవీల్లో చూసింది కొంతేనని, దొరికిన దొంగలది చాలా ఉందని అన్నారు. రాబోయే రోజుల్లో అవన్నీ బయటపడతాయని, త్వరలోనే ఢిల్లీ పీఠమే దుమ్ము రేగిపోయే పరిస్థితి వస్తుందని చెప్పారు. "కేసీఆర్ గట్టిగా మాట్లాడుతున్నడని, వాని సంగతి చూడండని బ్రోకర్లను పంపించిండ్రు. 20–30 మంది ఎమ్మెల్యేలను కొని, ప్రభుత్వాన్ని పడగొట్టి, తెలంగాణను వశం చేసుకొని ప్రైవేటీకరణ చేయాలని ఆలోచిస్తున్నరు. ఇంత అరాచకం జరుగుతుంటే... మనం మౌనం పాటిద్దామా? ప్రతి పౌరుడు, యువకుడు, విద్యావంతుడు తీవ్రంగా ఆలోచించాలి. ఈ దుర్మార్గులను కూకటివేళ్లతో పీకేసి బంగాళాఖాతంలో విసిరేస్తే తప్ప.. ఈ భారత దేశానికి నివృత్తి, నిష్కృతి లేదు" అని అన్నారు. మతోన్మాదులు, పెట్టుబడిదారుల తొత్తులు, పిచ్చి వ్యక్తులు, అరాచకం సృష్టించే వ్యక్తులు.. ప్రజాస్వామికంగా గెలిచినప్రభుత్వాలను ఇష్టారాజ్యంగా కూలగొట్టే దుర్మార్గులను తన్ని తరిమేయకపోతే దేశం బాగుపడదని పేర్కొన్నారు.

### మునుగోడులో బీజేపీకి డిపాజిట్ రాకూడదు..

"నా బలం, బలగం, నా శక్తి మీరే. మీ బలం చూసుకొనే కొట్లాడుతున్నాం. ఎవరికోసమైతే కొట్లాడుతున్నామో వాళ్లే సహకరించకపోతే మేమేం చేయగలం? వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టేటోళ్లకు మునుగోడులో డిపాజిట్ వచ్చినా కేసీఆర్ ఎంత మొత్తుకున్నా మాకే ఓట్లు గుద్దిండ్లు! అంటరు. నన్ను పక్కకు జరిపేస్తరు. మునుగోడులో చేనేత కార్మికులు చాలామంది ఉన్నారు. దేశంలో ఏ ప్రధానమంత్రి చేయని దుర్మార్గం నరేంద్రమోదీ చేశారు. ఎన్నో ఇబ్బందుల్లో ఉన్న చేనేత కార్మికులపై 5 శాతం జీఎస్టీ విధించి శిక్షిస్తున్నారు. అలాంటి బీజేపీకి చేనేత బిడ్డలు ఎలా ఓటేస్తారు? చేనేత కార్మికులు ఆలోచన చేయండి" అని కేసీఆర్ పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వానికి బుద్ధిరావాలంటే, జీఎస్టీ వాపస్ తీసుకోవాలంటే.. చేనేత కార్మికుల కుటుంబం నుంచి ఒక్క ఓటు కూడా బీజేపీకి వేయొద్దన్నారు. దేశంలో 4 లక్షల మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యం ఉన్నదని సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్ ద్వారా కేంద్ర ప్రభుత్వం అధికారికంగా చెబుతోందని, కానీ.. ఏ రోజు కూడా 2.10 లక్షల మెగావాట్ల కంటే ఎక్కువ విద్యుత్తు ఉత్పత్తి చేయలేదని తెలిపారు. 75 ఏళ్ల స్వాతంత్రం తర్వాత.. ఒక్క తెలంగాణ రాష్ట్రంలో తప్ప.. దేశంలో ఏ ఒక్క రాష్ట్రంలోనూ 24 గంటల కరెంటు అన్నివర్గాలకు ఇవ్వడంలేదన్నారు. కేంద్రం అవలింబించే దుర్మార్గపు వి?ధానాలు, కార్పొరేట్ల జేబులు, పెట్టుబడిదారుల ఖజానాలు నింపే పనులు, దుర్మార్గమైన ప్రైవేటీకరణ పాలసీతో కోట్లాది మంది ప్రజలు వంచనకు గురవుతున్నారని ఆరోపించారు. విద్యుత్తు సంస్కరణల ముసుగులో వ్యవసాయ మోటార్లకే కాకుండా ఇళ్లలోని మోటార్లకు కూడా మీటర్లు పెడతామంటున్నారని, ప్రధాని మోదీ జారీచేసిన సర్క్యులర్‌లోనే ఇది ఉందని చెప్పారు. దీనిని ఒప్పుకొందామా? మీటర్లు పెడతామన్నోడి పీక నొక్కుదామా? ప్రజలు ఆలోచించాలని అన్నారు.

### విశ్వ గురువా? విష గురువా?

"దేశంలో సక్కదనం ఏముంది? పైనపటారం.. లోనలొటారం.. ధంబాచారం. మాట్లాడితే విశ్వగురువు అంటరు. ఇంతకు విశ్వగురువా? విషగురువా? వాళ్లు నరుకుడు నరికితే.. ఇక్కడి నుంచి ఆక్కడిదాకా అరాచక, కిరాతక రాజకీయాలకు పాల్పడుతున్నారు" అని సీఎం కేసీఆర్ వ్యాఖ్యానించారు. డాలర్‌కు వ్యతిరేకంగా రూపాయిని చ్యూస్త రూ.82 అయిందని, నేపాల్, పాకిస్థాన్, బంగ్లాదేశ్ కరెన్సీ కన్నా అధ్వాన్నంగా ఉంటుందా? ఇండియా ఆకలి రాజ్యంగా మారుతుందా? దీనికి బాధ్యులు ఎవరు? అని ప్రశ్నించారు. "ధరల పెరుగుదలకు కారణం ఎవరు? సిలిండర్ రూ.1200 చేసింది ఎవరు? పెట్రోల్, డీజిల్ ధరలు పెంచింది ఎవరు? అలాంటి వారికి ఓటు వేయాలా?" అని అన్నారు. తెలంగాణ మాదిరిగానే.. దేశాన్ని బాగుపరిచేందుకు బీఆర్ఎస్ పుట్టుకొస్తుందని కేసీఆర్ చెప్పారు. ఇది చాలా గొప్ప అవకాశమని, ఈ సువర్ణావకాశం మునుగోడుకే దక్కినట్లవుతుందని తెలిపారు. దేశ రాజకీయాలను మలుపు తిప్పడానికి పునాదిరాయి పెట్టే అవకాశం మునుగోడుకే దక్కిందన్నారు. రేపు కేసీఆర్ ఎంత ఎత్తుకు ఎదిగినా అందుకు పునాదిరాయి మునుగోడే అవుతుందని పేర్కొన్నారు. ఎల్లకాలం మునుగోడును తన గుండెల్లో పెట్టుకుంటానని, అండదండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ దేశాన్ని కూడా మనమే నడిపిద్దామన్నారు. రాష్ట్ర విభజన హామీల అమలుకు బీజేపీకి, ప్రధాని మోదీకి ఎనిమిదేళ్లు చాలలేదా? అని ప్రశ్నించారు. "మన నీళ్ల వాటా ఇవ్వడానికి ఏమైంది? నేను మహామొండి. మునుగోడులోని ప్రతి ఎకరానికీ నీళ్లు తెచ్చే బాధ్యత నాది. ఎక్కడి వరకైనా కొట్లాడి.. తలపెట్టిన ప్రాజెక్టును పూర్తిచ్చేస బాధ్యత నాది" అని చెప్పారు. వంద పడకల ఆస్పత్రి, చండూరు రెవెన్యూ డివిజన్ కోరుతున్నారని, ప్రభాకర్‌రెడ్డిని గెలిప్టిస్త 15 రోజుల్లోనే ఈ కోరిక నెరవేరుస్తానని చెప్పారు.

### పోరాడే వారి చేతిలో కతి పెట్టండి..

టీఆర్ఎస్, వామపక్షాల నేతలు ఇంటింటికి వచ్చి చెబుతున్న విషయాలను ఆషామాషీగా తీసుకుంటే.. అన్యాయం జరుగుతుందని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలను హెచ్చరించారు. అరాచకాలపై పోరాటం చేస్తున్న వారి చేతిలో కత్తి పెడితే.. ప్రైవేటీకరణ, పెట్టుబడిదారుల తొత్తులను చీల్చి చెండాడి. ప్రజల ఆస్తులను కాపాడతామన్నారు. చేనేత బడ్జెట్‌ను టీఆర్ఎస్ హయాంలో రూ.1200 కోట్లు చేశామని, దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతుబీమా, రైతుబంధు ఇస్తున్నామని గుర్తు చేశారు. వీటన్నింటినీ ఉచితాలు అంటున్న ప్రధాని మోదీ... కార్పొరేట్ గద్దలకు నష్టం వచ్చిందని మాత్రం రూ.14 లక్షల కోట్లు ఇచ్చారని విమర్శించారు. ఏడాదికి కేవలం రూ.1.45 లక్ష కోట్లు ఖర్చు పెట్టగలిగితే దేశం మొత్తం వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు ఇవ్వవచ్చని, దీనిపై మోదీ సమాధానం చెప్పాలని, మనుగోడులో ఓట్లు అడిగే ముందు బీజేపీ నాయకులైనా చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజలను నూకలు తినమన్నవారి తోకలు కత్తిరించాలని, ప్రజలు చైతన్యంగా ఉంటే వాళ్ల ఆటలు సాగవని అన్నారు.

### ఉప ఎన్నికను బలవంతంగా రుద్దారు

మునుగోడు మీద ఉప ఎన్నిక బలవంతంగా రుద్దబడిందని కేసీఆర్ అన్నారు. కానీ, నియోజకవర్గ ప్రజలు ఇచ్చే తీర్పు వారికి చెంప పెట్టు కావాలన్నారు. గత 20 ఏళ్ల మంత్రి జగదీశ్‌రెడ్డి లేకుండా నల్లగొండ జిల్లాలో ఏ సభలో కూడా తాను మాట్లాడలేదని కేసీఆర్ చెప్పారు. వచ్చేటపుడు బాధతో వచ్చానన్నారు. "జగదీశ్‌రెడ్డి ఏం తప్పు చేశారు? ఆయన్ను ఎందుకు నిషేధించారు? మేం ఎక్కడైనా దౌర్జన్యం చేశామా? ప్రశాంత వాతావరణంలో మా ప్రచారం మేం చేసుకుంటున్నాం. ఆయన లేకపోవడం బాధగా ఉంది. వీటన్నింటికీ జవాబు 3వ తారీఖు నాడు ప్రజలు చైతన్యంతో.. శాంతియుతంగా ఓటు ద్వారా చెప్పాలి" అని అన్నారు.

### జాగ్రత్తగా ఓటు వేయాలి..

"టీఆర్ఎస్ నిన్న ఇవాళ వచ్చింది. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు చాలా ఏళ్ల క్రితం నుంచే ఉన్నాయి. కేసీఆర్ కంటే ముందు చాలా మంది ముఖ్యమంత్రులయ్యారు. మన మునుగోడు నీళ్ల గోస తీరిందా? అమెరికా తదితర దేశాల నుంచి వచ్చిన వాళ్లకు ఎగ్జిబిషన్లు పెట్టి చూపించారే తప్ప.. సమస్యను పరిష్కరించలేదు. అలాంటి నల్లగొండలో ఇప్పుడు ఫ్లోరైడ్ సమస్యలేదు. తాగునీటి తిప్పలు లేవు" అని సీఎం కేసీఆర్ అన్నారు. ఇప్పుడు రాష్ట్రం పచ్చబడగానే... నయవంచన చేసే పార్టీలు తిరుగుతున్నాయని విమర్శించారు. దండంపెట్టి చెబుతున్నానని, ఒళ్లు మరిచిపోయి ఓటేసి ఇల్లు కాలబెట్టుకోవద్దని అన్నారు. "ఎన్నికలు రాగానే గాయి, గత్తర కావొద్దు. బావ చెప్పిండనో, బామ్మర్ది చెప్పిండనో ఓటు వేయొద్దు. ప్రజల్లో చైతన్యం రాకపోతే దోపిడీ కొనసాగుతుంది. ఓటు వేసేటప్పుడే జాగ్రత్తగా వేయాలి" అని సూచించారు.

### ఆద్యంతం ఆకట్టుకునేలా ప్రసంగం

మునుగోడు ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా ఆదివారం నల్లగొండ జిల్లా చండూరులో నిర్వహించిన టీఆర్ఎస్ సభలో సీఎం కేసీఆర్ చేసిన ప్రసంగం ఆద్యంతం ప్రజలను ఆకట్టుకునేలా సాగింది. తాను ఎంత ఎత్తుకు ఎదిగినా మునుగోడును తన గుండెల్లో పెట్టుకుంటానంటూ నేరుగా ఇక్కడి ఓటర్ల మనుసును తాకే ప్రయత్నం చేశారు. కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని గెలిపిస్తే మునుగోడు ప్రజల డిమాండ్లను తీరుస్తానని, ఆ బాధ్యత తనదేనని భరోసా ఇచ్చారు. చేనేత కార్మికుల సమస్యలను ప్రస్తావించడం ద్వారా నియోజకవర్గంలో పెద్దసంఖ్యలో ఉన్న ఆ సామాజికవర్గానికి ప్రాధాన్యమిచ్చారు. ఇక బీజేపీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పేరును కూడా కేసీఆర్ ఎత్తలేదు. మరోవైపు కాంగ్రెస్ గురించి, ఆ పార్టీ అభ్యర్థి గురించి కూడా మాట్లాడకుండా వ్యూహాత్మకంగా వ్యవహరించారు. సీపీఎం, సీపీఐ నేతలతో మాత్రం రాజగోపాల్‌రెడ్డిపై విమర్శలు చేయించారు. కాగా, రాష్ట్రంలో ఇటీవల నిర్వహించిన కానిస్టేబుల్ ప్రిలిమ్స్ పరీక్షలో 22 ప్రశ్నలు తప్పుగా ఇచ్చి తమను గందరగోళానికి గురి చేశారంటూ పలువురు కానిస్టేబుల్ అభ్యర్థులు చండూరు సభలో నిరసన తెలిపారు. పోలీసులు వారందరినీ అరెస్టు చేసి పోలీసస్టేషన్‌కు తరలించారు.

# రాహుల్ రన్నింగ్!



భారత్ జోడోయాత్ర ఉల్లాసంగా, ఉత్సాహంగా సాగుతోంది. రాహుల్‌గాంధీ ప్రజల కష్టసుఖాలను తెలుసుకుంటూ ముందుకు సాగుతున్నారు. 53వ రోజు జోడో యాత్రలో రాహుల్ పిల్లలతో కలిసి పరుగెత్తడం అందరినీ ఆకర్షించింది. రాజాపూర్ సమీపంలో రాహుల్ గాంధీ చిన్నారులు ఆఫ్రాన్, అమీర్‌తో ముచ్చటించారు. రోజూ మార్నింగ్ వాక్ చేస్తారా.. అని వారిని అడిగారు. తన తో రన్నింగ్ చేస్తారా? అని ప్రశ్నించిన రాహుల్.. పరుగుపందెం పెట్టుకుందామా అని అడిగారు. చిన్నారులు సరే అన్నారు. అంతే వారితో కలిసి పరిగెత్తారు. దాదాపు 100 మీటర్ల మేర రాహుల్ పరుగుపెట్టారు. ఆయన వెనక చిన్నారులు, రేవంత్‌రెడ్డి, ఇతర నాయకులు పరుగులెత్తారు. వారంతా రాహుల్‌తోపాటు వేగంగా పరుగెత్తలేకపోయారు. 53వ రోజు జోడో యాత్ర మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల సమీపంలోని గొల్లపల్లి లలితాంబిక ఆలయం నుంచి రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గంలోని సోలీపూర్ జంక్షన్ వరకు కొనసాగింది. ఉదయం 6 గంటలకు మొదలైన పాదయాత్ర నాన్‌స్టాపగా 7.24 గంటల వరకు కొనసాగి, రాజాపూర్ వద్ద టీ బ్రేక్‌కు ఆపారు. అక్కడ నాయకులతో కలిసి తేనీరు సేవించిన రాహుల్.. తిరిగి 8.08 గంటలకు పాదయాత్ర ప్రారంభించారు. అక్కడి నుంచి రంగారెడ్డిగూడ స్టేజీ మీదుగా నడుస్తూ 9.27 గంటలకు పెద్దాయపల్లి స్టేజీ వద్దకు చేరారు. అక్కడ పాదయాత్రను ఆపి మధ్యాహ్న శిబిరానికి వెళ్లారు. రాహుల్ గాంధీతో పాటు ఏఐసీసీ నేతలు కేసీ వేణుగోపాల్, పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నేత మల్లు భట్టివిక్రమార్క, సీనియర్ నేతలు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జానారెడ్డి, మధుయాష్కీగౌడ్, కొండా సురేఖ, ఎమ్మెల్యే జగ్గారెడ్డి సతీమణి నిర్మల, కూతురు విజయతో పాటు భారీ సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ యాత్రలో నాయకులు, ప్రయాణికులు, తనను కలవడానికి వచ్చిన సంఘాల నాయకులతో రాహుల్ ముచ్చటిస్తూనే ఉన్నారు. పిల్లలు కనిపిస్తే వారిని దగ్గరకు తీసుకొని మాట్లాడి, చాక్లెట్లు ఇచ్చారు. హైదరాబాద్ నుంచి వచ్చిన ఇందిరాగాంధీ కుటుంబ అభిమాని ఇందుశ్రీ పాదయాత్రలో రాహుల్‌ని కలిశారు. ఆదివారం పాదయాత్రలో రాహుల్‌ను జానారెడ్డి కలిశారు. ఆయనతో కలిసి కొద్దిసేపు నడిచారు. నల్లగొండ జిల్లా నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాదయాత్రలో నడిచారు. తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటయ్య, కార్యద ర్శి వెంకటేశ్వరమ్మ రాహుల్‌తో కలిసి నడిచి సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షుడు శరత్ నాయక్, కోట శ్రీనివాస్ గౌడ్ రాహుల్‌తో కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు. తెలంగాణ ఉద్యమంలో 1200 మంది విద్యార్థులు అమరులైతే కేసీఆర్ ప్రభుత్వం 400 మందినే గుర్తించిందని వివరించారు. ఈ అంశాన్ని పూర్తిగా అధ్యయనం చేయాలని రేవంత్‌రెడ్డి, మధుయాష్కీగౌడ్‌కు రాహుల్ సూచించారు. ఉస్మానియా రీసెర్చ్‌స్కాలర్స్‌తో సమ్మేళనం ఏర్పాటు చేయాలని రేవంత్‌కు చెప్పారు. ఏపీలోని నెల్లూరుకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థిని జి.కార్తీక రోడ్డుపక్కన నిలబడి గొంతెత్తి అప్‌కమింగ్ ప్రైమ్ మినిస్టర్ రాహుల్‌గాంధీజీ అంటూ నినాదాలు చేయడం విన్న రాహుల్.. ఆమె వద్దకు వెళ్లి ఈ నినాదం చేయడానికి గల కారణమేంటని అడిగారు. పాదయాత్రలో ప్రజల సమస్యలు తెలుసుకుంటున్నారని, దేశానికి కాంగ్రెస్ అవసరమవని చెప్పారు. గ్రాము బంగారంతో తయారు చేసిన ఇందిరాగాంధీ బొమ్మను ఆమె రాహుల్‌కు అందించారు.



## అంత్యక్రియలకు అభిమన్యు రెడ్డి గారి ఆర్థిక సహాయం

వార్త మిర్రర్ జడ్చర్ల : రాజాపూర్ మండలంలోని కల్లెపల్లి గ్రామంలో గడ్డం చెన్నయ్య(85) అనే వృద్ధుడు అనారోగ్యంతో మృతి చెందారు.వారి మృతికి సంతాపం ప్రకటించి, అంత్యక్రియలకు ఆర్థిక సాయంగా BRS పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి గారు 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మూధ డైరెక్టర్ & బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీశైలం యాదవ్, ఎంపీటీసీ: రఘునందన్, సర్పంచ్ కవిత రాంగోపాల్, జగత్ రెడ్డి, సాకలి శ్రీను, బండ శ్రీను, పెంట రెడ్డి, కుమ్మరి బుచ్చయ్య, మాధవచారి, శంకరయ్య, BRS పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విజయం సాధించిన జాతీయ చేనేత ఐక్యవేదిక..



రంగారెడ్డి హస్తినాపురం వార్త మిర్రర్ అక్టోబర్ 30...రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అన్ని జిల్లా కేంద్రాలలో మగ్గంపై కాలుమోపిన వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ పై నిరసన కార్యక్రమాలను రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు చేయడం జరిగింది అదేవిధంగా జాతీయ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్ గారు ఈరోజు సాయంత్రం 6 గంటల వరకు డెడ్ లైన్ పెట్టడం మనందరికీ తెలిసిన విషయమే మరి ఈ టైం కంటే ముందే అధ్యక్షుల వారి పిలుపు దృష్టిలో ఉంచుకొని తెలంగాణ రాష్ట్ర చేనేత కార్మికులకు ఎమ్మెల్యే క్షమాపణ అడిగినందుకు దయాగుణంతో క్షమించి ముందు ముందు ఈలాంటి సంఘటనలు జరగకుండా చూసుకోవాలని ఇతవు పలకడం జరిగింది ఈ కార్యక్రమంలో జాతీయ చేనేత ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి మ్యాడం రామకృష్ణ పద్మశాలి కుల బంధువులు పాల్గొన్నారు



## మహిళా హెల్త్ క్యాంపును ప్రారంభించిన తీగల కృష్ణారెడ్డి

మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆర్ ఎన్ రెడ్డి నగర్ లో టికేఆర్ వాకర్స్ క్లబ్ మరియు ఆరెంజ్ హాస్పిటల్స్ వారి ఆధ్వర్యంలో మహిళా హెల్త్ క్యాంపును ప్రారంభించిన మహేశ్వరం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం ఎంతో ముఖ్యం. ముఖ్యంగా మహిళలు వారి యొక్క పనులలో నిమగ్నమై ఆరోగ్యం పెద్దగా శ్రద్ధ తీసుకోరు కాబట్టి ఇలాంటి మహిళా క్యాంపులను వినియోగించుకోవాలని సూచించారు .మహిళా మెడికల్ క్యాంపులు పెట్టడం చాలా సంతోషదాయకం ముఖ్యంగా టీకేఆర్ వాకర్స్ క్లబ్ మరియు ఆరెంజ్ హాస్పిటల్ వారికి మరియు వారి సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో TKR వాకర్స్ క్లబ్ అసోసియేషన్ మాధవరావు అర్జున్ రావు కె అమరేందర్ రెడ్డి మోహన్ రావు ఆరెంజ్ హాస్పిటల్ డీజీఎం సురేష్ బాబు డాక్టర్ సీమ సింగ్ మరియు కాలనీవాసులు ఎత్తున మహిళలు పాల్గొనడం జరిగినది.



## అప్పుడే పుట్టిన బిడ్డ నుండి వృద్ధుల వరకు ఆరోగ్య సేవలు

రంగారెడ్డి హస్తినాపురం వార్త మిర్రర్ అక్టోబర్ 30 : ఈరోజు ఎల్బీనగర్ నియోజకవర్గం హయత్ నగర్ లోని ఎస్వీ కన్వెన్షన్ లో జరిగిన ఆరోగ్య ప్రధాన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బి ఎన్ రెడ్డి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్ గౌడ్ హాజరయ్యారు.ఆరోగ్య ప్రధాన్ ద్వారా అప్పుడే పుట్టిన బిడ్డ నుండి వృద్ధుల వరకు ఆరోగ్య సేవలు అందించడం జరుగుతుందని ఆరోగ్య ప్రధాన్ ద్వారా దేశవ్యాప్తంగా ప్రతి గ్రామంలో సేవలందించేందుకు ముందు సాగుతున్నామని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రాపోలు శ్రీకాంత్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ సీఈవో జి సుధాకర్, ప్రతినిధులు కార్తీక్ గౌడ్ సాయి భాస్కర్ మహేందర్, వివేకానందరెడ్డి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేసిన కోరుట్ల సేవాదళ్ ఉపాధ్యక్షుడు వేగ్యారపు అభిషేక్



వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 30 : కోరుట్ల పట్టణంలోని ప్రైవేటు హాస్పిటల్ లో మేడిపల్లి మండల్ లింగంపేట గ్రామానికి చెందిన రాధా (35) యువతికి అత్యవసర పరిస్థితుల్లో ఏ పాజిటివ్ బ్లడ్ రెండు యూనిట్లు అవసరం కాగా వెంటనే స్పందించి. 11వసారి రక్తదానం చేసిన వేగ్యారపు అభిషేక్ మరియు 21 వ సారి రక్తదానం చేసిన జుంబర్తి రాంగోపాల్ (బొంబాయి కారి) గార్లను అభినందించిన కోరుట్ల సేవాదళ్ అధ్యక్షులు టిఆర్ఎస్ యూత్ ప్రధాన కార్యదర్శి పుప్పాల నాగరాజు మరియు పేషంట్ బందువులు వారిని అభినందించారు ఈసందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ఎవరికైనా అత్సవర సమయంలో ఎవరికైనా రక్తం అవసరం అయితే కోరుట్ల సేవాదళ్ వారిని సంప్రదించగలరు. 9966005153,9704345153

# కంఠమేశ్వర స్వామి దేవాలయానికి సిసి రోడ్డు నిర్మాణానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి హామీ

అమనగల్ వార్త మిర్రర్ అక్టోబర్ 30 : ఈరోజు ఆమనగల్ పట్టణంలో గౌడ సంఘం కమిటీ ఆహ్వానం మేరకు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పర్యటించడం జరిగింది. గౌడ సంఘం సోదరుల విజ్ఞప్తి మేరకు దేవాలయ రహదారి సిసి రోడ్ ( సుమారుగా 250మీ ) నిర్మాణానికి హామీ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ దేవాలయాలు మానసిక ప్రశాంతతను పెంపొందించుకోవడానికి దోహదపడతాయని, మంచి ఆహ్లాదకరమైన ప్రదేశంలో ఉన్న ఈ దేవాలయం వ్యూ చాలా బావుందని ప్రజలందరూ భక్తి భావాలను కల్గి ఉండాలన్నారు. అదే విధంగా మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్నటువంటి విద్యా , వైద్యం , ఉపాధి వంటి అవకాశాలు నిరుపేద ప్రజలకు అందేవిధంగా మా వంతు సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని తెలిపారు. మా సహకారంతోపాటు ప్రజల సహకారం ఉన్నప్పుడే ఆభివృద్ధి జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఎక్సిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్ రెడ్డి , స్నేహహస్తం ఫౌండర్ సీఐ మరియు దేవాలయ కమిటీ గౌరవ సలహాదారులు చరమందరాజు, ఫౌండేషన్ సభ్యులు సురేష్ రెడ్డి, దేవాలయ చైర్మన్ సుక్క అల్లాజి గౌడ్ ఉపాధ్యక్షులు పల్లె నారాయణ గౌడ్ సెక్రెటరీ గంగ రవీందర్ గౌడ్ చుక్క నిరంజన్ గౌడ్ గన్నోజు సత్యం, చంద్రశేఖర్, కొండల్, రమేష్.జగన్ గౌడ సంఘం సభ్యులు గజ బాలకృష్ణ పరమేశ్వర్ గౌడ్ సతీష్ తదితరులు పాల్గొన్నారు



# సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో నవంబర్ 2న బహిరంగసభ: దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



రంగారెడ్డి హస్తినాపురం వార్త మిర్రర్ అక్టోబర్ 30: ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో వున్న భూ రెజిస్ట్రేషన్ సమస్య ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కృషివల్ల పరిష్కారం కానుంది. అట్టి G.Oను తెరాస వర్కింగ్ ప్రెసిడెంట్, పురపాలక & ఐటి పరిశ్రమల శాఖ మంత్రివర్యులు కేటీఆర్ బుధవారం 02/11/2022 రోజున సాయంత్రం 04.00 గంటలకు సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం నందు జరిగే బహిరంగ సభలో ప్రకటన చేయనున్నారు. దానిలో భాగంగా ఈ రోజు సుధీర్ రెడ్డి గారు వారి నివాసంలో జీ.హెచ్.ఎం.సీ, ట్రాఫిక్, లా%డ%ఆర్డర్ అధికారులచే సమీక్ష సమావేశం నిర్వహించారు. అట్టి బహిరంగ సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో ఎల్.బి.నగర్ జోనల్ కమిషనర్ పంకజ, డిప్యూటీ కమిషనర్లు సురేందర్ రెడ్డి, మారుతి దివాకర్, కృష్ణయ్య,ఎల్.బి.నగర్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీధర్ రెడ్డి,ఎల్.బి.నగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# భారత్ జూడో యాత్రలో మేము సైతం అంటూ కాంగ్రెస్ శ్రేణులు షాద్‌నగర్ పయనం

మిర్యాలగూడ వార్త మిర్రర్ : భారత్ జూడో యాత్రకు సంఘీభావంగా ఆదివారం మిర్యాలగూడ, వేములపల్లి, మాడుగుల పల్లి మండలాలకు చెందిన కాంగ్రెస్ శ్రేణులు 800 మంది మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం మిర్యాలగూడ పట్టణంలో స్థానిక హౌసింగ్ బోర్డ్ కమాన్ నుండి ప్రధాన వీధుల గుండా జాతీయ జెండాలు చేతబట్టి హనుమాన్ పేట ఫ్లైఓవర్ వరకు పాదయాత్రను నిర్వహించారు. రాజీవ్ గాంధీతో జోడోయాత్రో పాల్గొనడానికి వంద వాహనాలలో షాద్ నగర్ కు పయనమయ్యారు. మహబూబ్ నగర్ జిల్లా గొల్లపల్లి గ్రామం నుండి షాద్ నగర్ వరకు రాహుల్ గాంధీ తో పాదయాత్ర చేయడానికి వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ భారత్ జూడో యాత్ర ఇప్పటికీ ప్రారంభమై 53 రోజులు అవుతున్నప్పటికీ ఎలాంటి అలుపు సొలుపు లేకుండా దేశ ప్రజల కోసం ఒక్క అడుగు అనే నినాదంతో రాహుల్ గాంధీ ఎడతెరిపి లేకుండా యాత్రను కొనసాగిస్తూ కార్మిక, కర్షక, రైతు, విద్యార్థులను కలుస్తూ వారి కష్టాలను తెలుసుకుంటూ దేశ ప్రజలకు అండగా నేనుంటానని భరోసాలు ఇస్తూ రాహుల్ గాంధీ చేస్తున్న పాదయాత్ర అద్వితీయమైనదని అన్నారు. రైతు కార్మిక కర్షక వ్యతిరేక ప్రభుత్వాలను గద్దె దించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని దేశ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలంటే ఈ మోసపూరిత బిజెపి టిఆర్ఎస్ ప్రభుత్వాల అవినీతిని ఎండగట్టాలని బిజెపి, టీఆర్ఎస్ చీకటి ఒప్పందాలతో ప్రభుత్వాలు నడిపిస్తున్నాయని వారి



వైఖరిని ప్రజలు గమనిస్తున్నారని వారికి తగిన సమయంలో తగిన రీతిగా బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నూకల వేణుగోపాల్ రెడ్డి, దేశి డి శేఖర్ రెడ్డి, జానీ, పందిరి రామకృష్ణ, బెజ్జం సాయి, కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కౌన్సిలర్లు వార్డు ఇన్చార్జులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రం ఏర్పాటుతోనే రైల్వే స్టేషన్లో మెరుగైన సౌకర్యాలు




మిర్యాలగూడ వార్త మిర్రర్ : మిర్యాలగూడను జిల్లా కేంద్రంగా చేయడంతోనే మిర్యాలగూడ రైల్వే స్టేషన్ లో అన్ని సౌకర్యాలు కల్పించబడతాయని జిల్లా సాధన సమితి నాయకులు అన్నారు. ఆదివారం స్థానిక రైల్వే స్టేషన్ లో ప్రయాణికులు ఆటో డ్రైవర్లతో కలిసి జిల్లా ఏర్పాటు ఆవశ్యత విషయమై చర్చించారు. జిల్లా కేంద్రం కాకపోవడంతో అన్ని సౌకర్యాలు ఉండి రైళ్లు ఆగడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన మిర్యాలగూడ నుండి 20 రైళ్లు వెళ్తున్నప్పటికీ కేవలం మూడు రైలు మాత్రమే ఆగుతున్నాయన్నారు. ఈ విషయమై పలుమార్లు ఎంపీలు ఎమ్మెల్యేలు జిల్లా సాధన సమితి నాయకులు రైల్వే అధికారులకు విన్నవిచ్చిన ఫలితం లేకుండా పోతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణ మిర్యాలగూడ జిల్లా కేంద్రం చేయాలని కోరారు. జిల్లా కేంద్రం చేయకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని ప్రయాణికులు ఆటో డ్రైవర్లు వాపోయారు. కార్యక్రమంలో మురళి యాదవ్ ఆటోడ్రైవర్లు కొండల్ జంగయ్య ,ఖాదర్, ఇబ్రహీం ,బద్రి, శ్రీనివాస్ చారి, కోటయ్య, గిరి తదితరులు పాల్గొన్నారు.

# ఓట్లు మనవి పదవులు వాళ్లక

**సగరులు సమిష్టిగా పోరాడాలి ఆర్థికంగా ఎదగాలి.. సగర సంగం రాష్ట్ర అధ్యక్షులు శేఖర్ సాగర్**

యాదాద్రి వార్త మిర్రర్ : నారాయణఖేడ్ సగర సంగం సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు శేఖర్ సాగర్ మాట్లాడుతూ సగరుల సమిష్టిగా పోరాడితే హక్కులను సాధించుకుంటామని తెలిపారు ఓట్లు వేయడమే కాదు సీట్లు సంపాదించుకొని పదవుల్లో ఉండి ప్రజలకు సేవ చేయాలని తెలిపారు సగర సంఘంలో సేవ చేసిన వారికి గౌరవం దక్కుతుందన్నారు భగవంతుడు శ్రీరాముడు రాజుల వంశం మనది మనమంతా సంఘటితంగా ఉండి రాజ్యాధికారం సాధించినప్పుడే మన బ్రతుకుల్లో వెలుగులు నిండుతాయని అన్నారు కార్యక్రమంలో ముత్యాల హరి కిషన్ సగర సతీష్ సగర శ్రీనివాస్ సాగర్ శివకుమార్ రవి ఎంపీటీసీ నారాయణ పాల్గొన్నారు




# బీఈడీ కళాశాలలు నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నాయి

## యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు వంగూరి వెంకటేశ్వర్లు

దేవరకొండ అక్టోబర్ 30 వార్తా మిర్రర్ : బీఈడీ కళాశాలలో యూనివర్సిటీ నిబంధనల ప్రకారం అర్హతలు లేకున్నా పర్మిషన్ ఇవ్వడం యూనివర్సిటీకి అధికారులకు తగదని యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు వంగూరి వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు... ఆదివారం రోజు దేవరకొండ పట్టణంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ యూనివర్సిటీ నిబంధనల ప్రకారం ఉండవలసినటువంటి అర్హతను ఏమీ లేకున్నా దేవరకొండ నియోజకవర్గం లో బీఈడీ కళాశాలకు పర్మిషన్ లేకుండా విద్యార్థుల నుండి ఎగ్జామ్ ఫీజుల పేరిట ప్రాక్టికల్ పేరిట అడ్మిషన్ పేరిట కళాశాల డెవలప్మెంట్ ఫీజు అక్రమ ఫీజులు పేరిట వసూలు చేస్తూ విద్యార్థులను ఇబ్బందుల గురి చేస్తున్న యూనివర్సిటీ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తూ కళాశాలలో సబ్జెక్టుల వారీగా లెక్చరర్లు లేకున్నా కళాశాలలకు పర్మిషన్ ఇవ్వడం దారుణం




అన్నారు మంచినీటి వసతి విద్యుత్ సౌకర్యం అర్హత కలిగినటువంటి లెక్చరర్లు ఇవన్నీ ఏమీ లేకుండా యూనివర్సిటీ అధికారులు కళాశాల యాజమాన్యాలతోటి కుమ్మక్కై అనుమతులు ఇవ్వడం తగదన్నారు తక్షణమే కళాశాలలు తనిఖీలు చేసి చట్టపరమైన చర్యలు తీసుకొని కళాశాలలో గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు మహమ్మద్ మైమూద్ వంశీ అల్తాఫ్ నగేష్ తదితరులు పాల్గొన్నారు.




## యాంటీ పొల్యూషన్ అవేర్నెస్ 5కెరన్‌ను ప్రారంభించిన బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరతసింహారెడ్డి

కుత్బుల్లాపూర్ వార్త మిర్రర్ మనోహర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో యాంటీ పొల్యూషన్ అవేర్నెస్ అవగాహన కార్యక్రమంలో భాగంగా సుచిత్ర డెకథ్లాన్ నుంచి ప్రారంభమై కొంపల్లి సినీ ప్లానెట్ వరకు జరిగిన 5కె రన్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని 5 కె రన్ ను ప్రారంభించిన బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత సింహారెడ్డి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మునుగోడు ముచ్చట్లు



## ఏ...యాడి.....కారు గుర్తుకు ఓటు ఘాల్

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : గిరిజన తండాలలో మంత్రి సత్యవతి రాథోడ్. ఏ..యాడి..కారు గుర్తుకు ఓటు ఘాల్ అంటూ తండాల్లో లంబాడీ భాషతో గిరిజనులకు గుర్తును చూపిస్తూ ప్రచారం చేస్తూ కనిపించారు.



## పాల్వాయి స్రవంతిని అధిక మెజార్టీతో గెలిపించాలి

### టిపిసిసి సభ్యులు బీర్ల అయిలయ్య ప్రచారం

యాదాద్రి వార్త మిర్రర్ : మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా చౌటుప్పల్ మండలం యణగండి తాండ గ్రామంలో గడపగడప ప్రచారంలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతి చేయి గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీ తో గెలిపించాలని కోరుతూ గ్రామంలో గిరిజన మహిళలలని కోరిన టీపీసీసీ మేంబర్–ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బీర్ల అయిలయ్య

## స్వతంత్ర అభ్యర్థి కె ఏ పాల్ కు సంపూర్ణ మద్దతు

### తెలంగాణ అమరవీరుల కుటుంబాల రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షులు మేకల రఘుమారెడ్డి



యాదాద్రి వార్త మిర్రర్ : తెలంగాణ ప్రభుత్వం 1500 మంది తెలంగాణ కోసం ఆత్మ బలిదానాలు చేశారని సంతాప తీర్మానం ప్రవేశపెట్టిన కేసీఆర్ కు నేడు ఆ కుటుంబాలు ఏ విధంగా ఉన్నాయో కూడా తెలియదు కేవలం 549 మందికి పది లక్షల రూపాయలు చొప్పున సహాయం అందజేసి అటెండర్ ఉద్యోగాలు ఇచ్చి తెలంగాణ అమరవీరుల కుటుంబాలను అవమానించారని అన్నారు. మేకల రఘుమా రెడ్డి కే ఏ పాల్ మహా నాయకుడు సంగారెడ్డి పట్టణానికి దగ్గరలో గల సదాశివపేటలో 1200 వందల ఎకరాల్లో ఆయన నిర్మించిన చారిటీ సిటీ మనకు నిలువెత్తు నిదర్శనమని ఉచిత విద్య ఉచిత వైద్యం ఉద్యోగాలు తన సొంత చారిటీ డబ్బులతో అభివృద్ధి చేస్తాను అని చెప్తున్నా డాక్టర్ కె ఏ పాల్ గారిని గెలిపించుకోవాలని టిఆర్ఎస్ బిజెపి పార్టీలకు గుణపాఠం చెప్పాలని కోరారు



## బిజెపి జనరల్ సెక్రటరీ సునీల్ బన్సల్‌నీ ఘనంగా సన్మానించిన బిజెపి నేత ఉప్పల లింగస్వామి

యాదాద్రి వార్త మిర్రర్ : మునుగోడు ఎన్నికల ప్రచారంలో భాగంగా సంస్థాన్ నారాయణపూర్ గ్రామానికి విచ్చేసిన బిజెపి పార్టీ జనరల్ సెక్రెటరీ సునీల్. బన్సల్ ఉప్పల లింగస్వామి ఆధ్వర్యంలో సునీల్ బన్సల్ సమక్షంలో అనేకమంది టిఆర్ఎస్ టిడిపి కాంగ్రెస్ కార్యకర్తలు ను శాలువా కప్పిబిజెపి ఆహ్వానించారు. బిజెపి నాయకులు సురపల్లి శివాజీ ఉప్పల వెంకటేష్ సురపల్లి జవహర్ పాల్గొన్నారు.




## మునుగోడులో అవకాశం ఇస్తే అధికార పార్టీ అవినీతిని ఓడిచేస్తా.

### స్వతంత్ర అభ్యర్థి కందండి మణిపాల్‌రెడ్డి

యాదాద్రి వార్తమిర్రర్ :మునుగోడు ఉప ఎన్నికల్లో నాకు అవకాశం ఇచ్చి గెలిపిస్తే ప్రభుత్వ అవినీతిని మునుగోడుకు పట్టిన చీడని వూర్చేస్తామని అన్నారు. టిఆర్ఎస్ బిజెపి పార్టీ అభ్యర్థులు అభివృద్ధిని పక్కనపెట్టి మందుతో డబ్బుతో గెలవాలని చూస్తున్నారని వారికి తగిన గుణపాఠం చెప్పాలంటే స్వతంత్ర అభ్యర్థిగా నన్ను కిటికీ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు

# తండాలు అభివృద్ధి కావాలి..టిఆర్ఎస్ ని గెలిపించుకోవాలి

### తండాల్లో ఓటు ఎవరికేస్తావంటే కారుకే అంటుర్రు..
### రాష్ట్ర గిరిజన,స్త్రీ-శిశు సంక్షేమ శాఖల మంత్రివర్యులు సత్యవతి రాథోడ్




సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : తండాలు అభివృద్ధి కావాలంటే టిఆర్ఎస్ ప్రభుత్వన్నీ గెలిపించుకోవాలని గిరిజనులను కలిసి ప్రచారంలో అడిగితే టిఆర్ఎస్ కె మా ఓటు అంటూర్రు అని రాష్ట్ర గిరిజన,స్త్రీ–శిశు సంక్షేమ శాఖల మంత్రివర్యులు సత్యవతి రాథోడ్ అన్నారు.మునుగోడు ఎన్నికల్లో భాగంగా సంస్థాన్ నారాయణపురం మండలం పొర్లగడ్డ తండా,రాధా నగర్ తండా గ్రామపంచాయతీల పరిధిలోని తండాల్లో ఆదివారం ఇంటింటికి తిరుగుతూ,కారు గుర్తుకు ఓటు వేసి టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి భారీ మెజారిటీతో గెలిపించాలంటూ విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు, యువత, పెద్దవాళ్లు,ప్రజలతో మమేకమవుతూ వారి కష్టాలు తెలుసుకుంటూ అండగా నిలుస్తున్నారు.గిరిజనులకు10 శాతం రిజర్వేషన్, రైతుబంధు,రైతు బీమా, ఆసరా పింఛన్లు వంటి అద్భుతమైన పథకాలు అందిస్తున్న సీఎం కేసీఆర్ కె మా మద్దతు అంటూ స్వచ్ఛందంగా ప్రజలు ముందుకు వస్తున్నారన్నారు. ప్రతి గడపకు తెలంగాణ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని పేర్కొన్నారు.గిరిజన అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు,గిరిజనులు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టింది తెలిపారు.రాజగోపాల్ రెడ్డి స్వార్థం కారణంగానే మునుగోడులో ఉపఎన్నికలు. కుట్రల బిజెపికి ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు.నియోజకవర్గ అభివృద్ధి చేస్తాడని నమ్మి ఇక్కడి ప్రజలు ఓటేస్తే వారి నమ్మకాన్ని నట్టేట ముంచిన ఘనుడు రాజగోపాల్ రెడ్డి అన్నారు.ఎమ్మెల్యేగా గెలుపొందిన రాజగోపాల్ రెడ్డి ఏనాడు తమ ప్రాంతాలకు రాలేదని,తమను పట్టించుకోలేదని ప్రజలు చెబుతున్నారన్నారు.మునుగోడు అభివృద్ధి టిఆర్ఎస్ తోనే సాధ్యం.కారు గుర్తుకు ఓటు వేసి అభివృద్ధిని విస్తృతం చేసుకోవాలని వివరించారు.బిజెపి, కాంగ్రెస్ నాయకుల మాయమాటలు నమ్మే పరిస్థితిలో ఇక్కడి ప్రజలు లేరు.టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాజు నాయక్,మాజీ సర్పంచ్ బిచ్య నాయక్,వార్డు మెంబర్ లు హారిక రాజేష్ నాయక్,రాజు నాయక్, సోనాబాయ్,హాథిరామ్,కొర్ర రాజు,భాను ప్రకాశ్,దశరథ, కార్తీక్ నాయక్,రాజు నాయక్, దుదియా,లోక్య నాయక్,శ్రీను నాయక్,బిచ్చు నాయక్,బాలు, మత్య,అంతిరామ్,బాను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుందాం ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు



కుత్బుల్లాపూర్, వార్త మిర్రర్ మునుగోడు నియోజకవర్గం కొయ్యలగూడెం గ్రామ ప్రజలతో సమావేశమై బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని భారీ మెజారిటీ తో గెలిపించి, మునుగోడు అభివృద్ధి గురుంచి పట్టించుకోని ప్రత్యర్థులకు గుణపాఠం చెప్పాలని గ్రామ ప్రజలను కోరారు, నవంబర్ నెల 3వ తారీకున జరగబోయే ఎన్నికల బ్యాలెట్ నమూనాను చూపిస్తూ అందులోని క్రమసంఖ్య రెండు లో ఉన్న బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని గ్రామ ఓటర్లను చైతన్యపరిచిన మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా గ్రంధాలయం శాఖ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్ గారు, దుండిగల్ మున్సిపల్ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, %ు=ూ% పార్టీ నాయకులు మురళీ యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, పార్టీ కుటుంబసభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.



## మునుగోడు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రేగొండ సర్పంచ్ ఏడునూతల నిశిదర్ రెడ్డి

రేగొండ : వార్త మిర్రర్ : మునుగోడు నియోజకవర్గంలోని చండూరు మండలంలోని ఇడికూడా గ్రామంలో బిజెపి అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటికి వెళ్లి ప్రచారం చేస్తూ ప్రతి ఓటర్ ను కలుస్తూ మీ అమూల్యమైన ఓటు కమలం పువ్వు గుర్తుకు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని భూపాలపల్లి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి , రేగొండ సర్పంచ్ ఏడు నూతుల నిశిధర్ రెడ్డి , రేగొండ మండల అధ్యక్షులు దాసరి తిరుపతిరెడ్డి, జిల్లా యువ మోర్చా అధ్యక్షులు గొర్రె శశి కుమార్, బీజేవైఎం జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ బిల్ల రాజ్ కుమార్, బిజెపి గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి భానోత్ రాజేందర్ నాయక్, కిషన్ మోర్చా జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కాడవేన రాకేష్, బూత్ అధ్యక్షులు గ్రామ పెద్దలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు అభివృద్ధి జరగాలంటే టిఆర్ఎస్‌కు ఓటేయండి: పండాల రాజశేఖర్‌గౌడ్



రంగారెడ్డి హస్తినాపురం వార్త మిర్రర్ అక్టోబర్ 30. : మునుగోడులో అభివృద్దే జరగలేదు నిధులే ఇవ్వలేదు అందుకే రాజీనామా అనేది బీజేపీ అభ్యర్థి కోమటి రెడ్డి. రాజగోపాల్ రెడ్డి అసత్య ప్రచారమని టి.ఆర్.యస్ పార్టి సీనియర్ నాయకులు పండాల రాజశేఖర్ గౌడ్ అన్నారు ఇప్పటి వరకు తెరాస ప్రభుత్వము మునుగోడు నియోజక వర్గం కొరకు 3,34,994 ( లక్షల్లో) మందికి 10,258 కోట్ల నిధులు సంక్షేమ కార్యక్రమాలకు విడుదల చేసింది రైతు బంధు కొరకు 1,041.53కోట్లు విడుదల చేసింది, దీని ద్వారా 1,01,161 రైతులు లబ్ది పొందారు.స్వయం సహాయక బృందాలకు 8,164 కోట్లు విడుదల చేసింది, దీని ద్వారా 21,990 సభ్యులు లబ్ది పొందారు.కళ్యాణ లక్ష్మి/ షాది ముభారక్ కొరకు 81.80కోట్లు విడుదల చేసింది, దీని ద్వారా 8,917 మంది లబ్ది పొందారు.ఆసరా పెన్షన్ కొరకు 8.85 కోట్లు విడుదల చేసింది, దీని ద్వారా 40,543 మంది లబ్ది పొందారు.ఆపదలో ఆదుకునే CMRF (ముఖ్యమంత్రి సహాయ నిధి )ద్వారా 17.03 కోట్లు విడుదల చేసింది, దీని ద్వారా 4562 మంది లబ్ది పొందారు రైతు కుటుంబం లో సభ్యులు కోల్పోతే రైతు భీమా ద్వారా 56.30 కోట్లు విడుదల చేసింది, దీని ద్వారా 1,126 కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంది. రైతు రుణమాఫీ కొరకు 220.04 కోట్లు విడుదల చేసింది, దీని ద్వారా 42,148 మంది రైతులు లబ్ది పొందారు.వడ్డీ లేని రుణాల కొరకు 86.69 కోట్లు విడుదల చేసింది, దీని ద్వారా 42,029 మంది లబ్ది పొందారు.పంట కొనుగోలు కోసం 492.17 కోట్లు విడుదల చేసింది. విడుదల చేసింది, దీని ద్వారా 100 మంది దళిత కుటుంబాలు లబ్ది పొందారు, దశల వారీగా ఈ పథకం అమలు అవుతుంది.కేసిఆర్ కిట్ పథకం కొరకు 7.10 కోట్లు విడుదల చేసింది, దీని ద్వారా 9,946 మంది లబ్ది పొందారు.డైరీ యూనిట్ పథకం కొరకు 5.37కోట్లు విడుదల చేసింది, దీని ద్వారా 672 మంది లబ్ది పొందారు.600 కోట్లతో డబుల్ రోడ్ల నిర్మాణం: చౌటుప్పల్ –గూడాపుర్ –నల్గొండ ( వయా మునుగోడు) మాల్ – చండుర్ –కనగల్లు కుదబక్షి పల్లి –మర్రిగుడ –నాంపల్లి – గుర్రంపోడ్ నార్కేట్ పల్లి– మునుగోడు– ఇర్కుడ 2000 కోట్ల విలువైన రిజర్వాయర్ పనులు: శివన్న గూడెం – చర్ల గూడెం రిజర్వాయర్ పనులు (1200 కోట్లు) లక్ష్మణ పురం రిజర్వాయర్ పనులు (800 కోట్లు)"ఎన్ని ఎండ్ల నుండో పట్టి పీడిస్తున్న ఫ్లోరైడ్ సమస్యకి మిషన్ భగీరథ పథకం ద్వార పరిష్కారం చూపింది తెలంగాణ ప్రభుత్వం అని బీజేపీ అభ్యర్థికి కావల్సింది నియోజక వర్గ అభివృద్ధి కాదు,అయన వ్యాపార అభివృద్ధి అందుకే కారు గుర్తుకు ఓటేద్దాం– మునుగోడుని అభివ్రుద్ధి చేసుకుందాం అని మునుగోడు ప్రజలను కోరారు

# ఆడబిడ్డ పాల్వాయి స్రవంతినీ ఆదరించి ఆశీర్వదించండి

### భీల్యా నాయక్, మాజీ మంత్రి శ్రీధర్ బాబు ప్రకాష్ రెడ్డి



మర్రిగూడ అక్టోబర్ 30 వార్తా మిర్రర్ :: మునుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా ఆదివారం నాడు మర్రిగూడ మండలం టౌన్ లో కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ సెక్రటరీ మాజీ మంత్రి ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యులు శ్రీధర్ బాబు,శాసన మండలి సభ్యులు జీవన్ రెడ్డి తో కేతావత్ బీల్య నాయక్ కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి, రాబోవు రోజులలో కాంగ్రెస్ పార్టీ చేసే అభివృద్ధి పనులు, పథకాలు, వెనుకబడిన వర్గాలకు చేసే పనుల గురించి వివరించారు. బిజెపి రాష్ట్రంలో రాజకీయ లబ్ధి కోసమేనని ఆయన అన్నారు..టిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి ని గాలికి వదిలేసింది కేవలం రాజకీయ లబ్ధి కోసమే లేనిపోని హామిలతొ ప్రజలను మభ్యపెట్టుతున్నారాని ఆయన అన్నారు.. ఏదిఎమైన ఇక్కడ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతి గెలుపు మునుగోడు ప్రజలకు చాలా అవసరమని ఆయన తెలిపారు. ఈ గెలుపుతో కాంగ్రెస్ పార్టీ కి పూర్వ వైభవం రాబోతుందని ఆయన నిరంతరం పనిచేసే ప్రతి ఒక్క కార్యకర్త అని నాయకున్ని నాయకులను కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు గుర్తిస్తుందని ఆయన తెలిపారు.. మునుగోడు ఎన్నికల ప్రచారంలో భాగంగా నిత్యం ప్రచారంలో భాగస్వాములైన కేతావత్ బిల్యా నాయక్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ఇంచార్జులు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## కమలా సాహూ సోషల్ సర్వీస్ అవార్డుకు సంధ్యారెడ్డి



దేవరకొండ అక్టోబర్ 30 వార్తా మిర్రర్ : కమలా సాహూ సోషల్ సర్వీస్ అవార్డుకు దేవరకొండ పట్టణానికి చెందిన మహాలక్ష్మి మహిళా మండలి అధ్యక్షురాలు మాదిరెడ్డి సంధ్యారెడ్డి ఎన్నికైనట్లు జాతీయ సోషల్ ఆర్గనైజేషన్ సీనియర్ సిటిజన్ ముంబై వారు తెలియజేశారు. ఈ అవార్డును నవంబర్ 16 17 తేదీల్లో కర్ణాటకలోని మైసూర్ లో ఇవ్వనున్నట్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్తమ సీనియర్ సిటిజన్ సోషల్ ఆర్గనైజేషన్ రంగంలో విశిష్ట సేవలందించినందుకు గాను తనకు అవార్డు దక్కిందని ఆమె తెలిపారు. ఈ అవార్డు రావడం పట్ల దేవరకొండ మహాలక్ష్మి మహిళా మండలి సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.



## 132 డివిజన్ వినాయక్ నగర్ ఆధ్యక్షులు నదీమ్ రాయి ఆధ్వర్యంలో ఘనంగా ఛత్‌పూజ కార్యక్రమం

కుత్బుల్లాపూర్ వార్త మిర్రర్ ఎమ్మెల్యే కె పి వివేకానంద్ సహకారం తో 132వ డివిజన్ వినాయక్ నగర్ ఆద్యక్షులు నదీమ్ రాయి మరియు వారి కమిటీ ఆధ్వర్యంలో ఛత్ పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. నందు సింగ్ , నితీష్ పాశ్వాన్, సందీప్ సింగ్ అంబర్ పాశ్వాన్, సంతోష్ సింగ్, సుకేష్ సింగ్, ముకేశ్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడులో నువ్వా.. నేనా?..

**సంచలనంగా మారిన ఉప ఎన్నిక**

**పట్టు బిగించిన తెరాస**

**కలిసి రానున్న కమ్యూనిస్టుల మద్దతు**

**హోరాహోరీగా పోరాడుతున్న భాజపా**

**రాజగోపాల్‌రెడ్డి బలంపైనే నమ్మకం**

**పుంజుకున్న కాంగ్రెస్**

**సంప్రదాయ ఓట్లపై దృష్టి**



**భూపాలపల్లి ( ప్రతినిధి ) వార్త మిర్రర్**

మునుగోడు రణక్షేత్రాన్ని తలపిస్తోంది. వ్యూహ ప్రతివ్యూహాలు, ఎత్తులు పై ఎత్తులు, నాయకుల కొనుగోళ్లు, రాజకీయ పార్టీలు పోటీపడి పెడుతున్న ఖర్చుతో రాష్ట్రాన్ని ఆకర్షిస్తోంది. జెండాలు, ర్యాలీలు, సభలు, సమావేశాలు, ధావత్‌లు, మంత్రులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తల వాహనాలతో మునుగోడు నియోజకవర్గమంతా సందడి నెలకొంది. ఇక్కడ తెరాస, భాజపా, కాంగ్రెస్‌ల మధ్య త్రిముఖ పోటీ ఉన్నా..తెరాస, భాజపాల మధ్య నువ్వానేనా?అనేలా పరిస్థితి నెలకొంది. తెరాసకు వామపక్షాల మద్దతు బలంగా మారగా, భాజపా ఎక్కువగా కాంగ్రెస్ ఓటుబ్యాంకుపై ఆధారపడి ఉంది. వీరిని తమ వైపు తిప్పుకొనే ప్రయత్నం చేస్తోంది. కొన్ని రోజులుగా ప్రచార ఉద్ధృతిని పెంచిన కాంగ్రెస్ సంప్రదాయ ఓటు బ్యాంకును నిలబెట్టుకునేందుకు గట్టి ప్రయత్నం చేస్తోంది. కార్యకర్తలను నిలబెట్టుకునే ప్రయత్నం చేసి కొంతవరకు సఫలీకృతమైనట్లు కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో భాజపా కాంగ్రెస్ ఓటుబ్యాంకుకు పూర్తిగా గండికొట్టేందుకు అన్నిరకాల ప్రయత్నాలు చేస్తోంది.

### పట్టు బిగించిన తెరాస..

మునుగోడు ఉప ఎన్నికలో ఎలాగైనా గెలిచి తీరాలన్న పట్టుదలతో పని చేస్తున్న తెరాస నియోజకవర్గంపై పూర్తి స్థాయిలో పట్టు బిగించింది. గత అసెంబ్లీ ఎన్నికల తర్వాత జరిగిన నాలుగు ఉప ఎన్నికల్లో రెండు చోట్ల తెరాస గెలుపొందగా రెండు చోట్ల భాజపా విజయం సాధించింది. మునుగోడులో ఇతర పార్టీలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వకూడదని మొత్తం పార్టీ యంత్రాంగాన్ని రంగంలోకి దింపింది. ప్రతి మూడు గ్రామాలకు ఒక ఎమ్మెల్యే, మండలానికి ఇద్దరు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, జిల్లా పరిషత్, డీసీసీబీ, కార్పొరేషన్ల ఛైర్మన్లు.. ఇలా అందరూ ఆయా గ్రామాల్లోనే ఉంటూ తెరాస అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డి విజయానికి కృషి చేస్తున్నారు. ప్రతి 100 మంది ఓటర్లకు ఒకరిని ఇన్‌ఛార్జిగా నియమించారు. సామాజిక సమీకరణాలను బట్టి నాయకులను రంగంలోకి దింపుతున్నారు. ప్రజాప్రతినిధులు, కార్యకర్తలందరూ కలిసి వందల మంది నియోజకవర్గంలోనే ఉంటూ పూర్తిగా పట్టుబిగించారు. జనాభా లెక్కలు సేకరించినట్లుగా ఇంటింటి సర్వే చేసి ఎవరేంటన్న పూర్తి సమాచారాన్ని తమ దగ్గర పెట్టుకొని ప్రచారంలో మార్పులు చేసుకొంటూ ముందుకెళు_న్నారు.

### వామపక్షాల మద్దతు కీలకం

తెరాసకు వామపక్షాల మద్దతు ఈ ఎన్నికల్లో కీలకంగా మారింది. నియోజకవర్గం నుంచి సీపీఐ అయిదుసార్లు గెలుపొందడం, ఉభయ కమ్యూనిస్టులకు కార్యకర్తలతోపాటు తగినంత ఓటింగ్ ఉండటం, ముఖ్య నాయకులంతా ప్రచారంలో చురుగ్గా పాల్గొంటుండటంతో కిందిస్థాయి కార్యకర్తలు కూడా తెరాసతో కలిసి నడుస్తున్నారు. ఈ నియోజకవర్గంలో కొన్నిచోట్ల స్థానిక సంస్థల ఎన్నికల్లోనే తెరాస, కమ్యూనిస్టుల మధ్య అవగాహన ఉంది. ఉదాహరణకు 'ఈనాడు' ప్రతినిధి పుట్టపాక గ్రామానికి వెళ్లినపుడు అక్కడ కరీంనగర్ జిల్లా నుంచి ఇన్‌ఛార్జిగా వెళ్లిన ఓ తెరాస ఎమ్మెల్యేతో కలిసి వామపక్షాల కార్యకర్తలు ప్రచారం చేయడం కనిపించింది. నాలుగువేలకు పైగా ఓట్లున్న ఈ గ్రామంలో సర్పంచ్ తెరాస నేత కాగా ఉప సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు సీపీఎం వారు. ఒక స్కూలు కమిటీ తెరాసకు, ఇంకో స్కూలు కమిట్జీ అధ్యక్షపదవి సీపీఎంకు ఉన్నాయి. మరికొన్ని గ్రామాల్లోనూ ఇదే పరిస్థితి ఉంది. వామపక్షాల వారు అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చారు. పురపాలక సంఘం ఎన్నికల్లో కాంగ్రెస్‌తో కలిసి పోటీ చేసినా తర్వాత బయటకు వచ్చారు. ఈ ఎన్నికల్లో భాజపాను ఓడించే లక్ష్యంతో తెరాసకు మద్దతు ఇవ్వడంతోపాటు ప్రచారంలో చురుగ్గా ఉన్నారు. ఇది తెరాసకు లాభించే అంశమనే అభిప్రాయం పలువురి నుంచి వ్యక్తమైంది. 'చిన్నప్పటి నుంచి చెప్పులషాపు ఉంది, వాటి ధరలు విపరీతంగా పెరిగాయి, జీఎస్టీ భారం అదనం. సిలిండర్ ధర చాలా పెరిగింది, కొన్నేళ్లుగా ఇక్కడ ఏం పనులు జరగలేదు. అధికార పార్టీ అభ్యర్థే ఇక్కడ కూడా ఉంటే కొన్ని పనులు జరిగే అవకాశం ఉంది' అని చౌటుప్పల్‌కు చెందిన పింజరి దుర్గాలాల్ అభిప్రాయపడ్డారు. 'గ్రామాల్లో మకాం వేసిన నాయకులు ప్రజల దగ్గరికి వెళ్లి కొన్ని పనులు చేయిస్తున్నారు. పెద్ద పనులు ఉంటే ఎన్నికల తర్వాత చేయిస్తాం అంటున్నారు. దీనివల్ల ప్రజల్లో సానుకూలత వ్యక్తమవుతోంది' అని చౌటుప్పల్‌లో కిరాణాదుకాణం నిర్వహిస్తున్న వెంకటేశ్ పేర్కొన్నారు. 'నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడింది. అధికార పార్టీ అయితే అవకాశం ఉంటుంది' అని ఎల్లగిరి గ్రామానికి చెందిన ఉప సర్పంచి బుచ్చిరెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ నుంచి తాము తెరాస వైపు వచ్చామని కూడా కొందరు చెప్పారు.

### గెలిచి తీరాలన్న పట్టుదలతో భాజపా...

రెండు ఉప ఎన్నికల్లో గెలిచిన భాజపా, ఈ ఉప ఎన్నికలో కూడా గెలిచి రాష్ట్రంలో తెరాసకు తామే ప్రత్యామ్నాయం అని నిరూపించడానికి పట్టుదలతో పని చేస్తోంది. నియోజకవర్గంలో భాజపాకు పట్టు లేకపోయినా తాజా మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత అభ్యర్థి రాజగోపాల్‌రెడ్డి పైనే పూర్తిగా ఆధారపడి ఉంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి గెలుపొందిన ఆయన కొన్నాళ్ల క్రితం రాజీనామా చేయడంతో వచ్చిన ఉప ఎన్నికలో భాజపా అభ్యర్థిగా రంగంలోకి దిగారు. చాలా కాలంగా కాంగ్రెస్‌లో ఉండటం వల్ల నియోజకవర్గంలోని ఆ పార్టీ నాయకులను, ఓటర్లను పూర్తిగా తనవైపు తిప్పుకోవచ్చునే ధీమాతో పోటీకి దిగారు. ఇందులో కొంతవరకు సఫలీకృతమైనా, భాజపాకు గ్రామాల్లో క్యాడర్ లేకపోవడంతో ఎక్కువ గ్రామాల్లో పూర్తిగా కాంగ్రెస్ నుంచి వచ్చిన వారిమీదనే ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. భాజపా ముఖ్యనాయకులు, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కార్యకర్తలు ఈయనకు అండగా ప్రచారంలో ఉన్నారు. భాజపా ముఖ్యనాయకులు, కేంద్రమంత్రి, ఎంపీలు, గత ఉప ఎన్నికల్లో గెలిచిన ఎమ్మెల్యేలు ఇలా అందరూ పూర్తి స్థాయిలో కేంద్రీకరించి పని చేస్తున్నా, కాంగ్రెస్ ఓటు బ్యాంకు ఏ మేరకు రాజగోపాల్‌రెడ్డి వైపు వస్తుందన్న దానిపైనే ఆయన విజయావకాశాలు ఆధారపడి ఉన్నాయి. గతంలో గ్రామాల్లో కొందరికి వ్యక్తిగతంగా చేసిన సాయం ఉపయోగపడుతుందని కొందరు పేర్కొంటున్నారు. చేస్తామని చెప్పి చేయనివి కూడా ప్రభావం చూపే అవకాశం ఉందని మరికొందరు వ్యాఖ్యానించారు. యువతకు నిరుద్యోగ సమస్య ప్రధానంగా ఉంది. పీఈటీ చేసి డీఎస్సీ కోసం ఎదురుచూస్తూ, నోటిఫికేషన్ రాకపోవడంతో చిన్న దుకాణం పెట్టుకొన్నా అంటూ ఒకరు భాజపా అభ్యర్థి పట్ల సానుకూలత వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుంచి నిధులు రాకపోయినా ఆయన వ్యక్తిగతంగా పలు పనులు చేశారని నాంపల్లి మండలం, తుమ్మలపల్లికి చెందిన రామిరెడ్డి అనే రైతు పేర్కొన్నారు. ఇలాంటి అభిప్రాయం వ్యక్తం చేసిన వారిలో ఎక్కువ మంది గతంలో కాంగ్రెస్‌కు ఓటేసిన వారు కావడం గమనార్హం. భాజపాలో పాత, కొత్త నాయకుల మధ్య సమన్వయ లేమి కూడా కొన్ని చోట్ల సమస్యగా ఉందనే అభిప్రాయాన్ని ఆ పార్టీకి చెందిన కార్యకర్తలు కొందరు వ్యక్తం చేశారు. అధికార పార్టీ పట్ల కొన్ని వర్గాల్లో వ్యక్తమయ్యే వ్యతిరేకత కూడా తమకు దోహదపడుతుందని మరి కొందరు అన్నారు. పోలింగ్ దగ్గరపడే సమయానికి కాంగ్రెస్ నుంచి ఎక్కువ మంది తమవైపే వస్తారని భాజపా నేతలు ధీమాతో ఉన్నా, ఆచరణలో ఏమేరకు సఫలీకృతులవుతారో చూడాల్సి ఉంది.

### ఓటు బ్యాంకును నిలబెట్టుకునేందుకు కాంగ్రెస్...

గతంలో ఆరుసార్లు ఈ నియోజకవర్గం నుంచి గెలుపొందిన కాంగ్రెస్ తన ఓటు బ్యాంకును నిలబెట్టుకోవడానికి తీవ్రంగా శ్రమిస్తోంది. ఈ నియోజకవర్గం నుంచి అయిదుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన పాల్వాయి గోవర్ధనరెడ్డి కుమార్తె స్రవంతి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేస్తున్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి గెలిచి, ఇప్పుడు భాజపా అభ్యర్థిగా బరిలోకి దిగిన రాజగోపాల్‌రెడ్డి వెంట ఎక్కువ మంది నాయకులు వెళ్లడంతో ఉన్నవారిని కూడగట్టుకోవడానికే ఆమె ఎక్కువగా శ్రమించాల్సి వచ్చింది. ముఖ్యనాయకుల్లో కొందరు మాత్రమే అడపదడపా ప్రచారానికి వెళ్లినా, అభ్యర్థిత్వం ప్రకటించినప్పటి నుంచి గ్రామాల్లో ఆమె విస్తృతంగా పర్యటిస్తూ ఓటర్ల దగ్గరకు వెళ్లారు. గోవర్ధనరెడ్డికి నియోజకవర్గంలో ఉన్న గుర్తింపు, సంప్రదాయంగా కాంగ్రెస్ వైపు ఉండే ఓటర్లపై ఎక్కువగా ఆధారపడ్డారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, ఎంపీ ఉత్తమ్ కుమార్‌రెడ్డితో సహా పలువురు నాయకులు నియోజకవర్గంలో పర్యటించి సభలు , సమావేశాలు నిర్వహించారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన నాయకులతో గత కొన్ని రోజులుగా ప్రచారం పెరిగింది. ఓ స్థాయిలో జరుగుతున్న ప్రచారం, అభ్యర్థి పట్ల కొన్ని వర్గాల్లో.. ప్రత్యేకించి మహిళల్లో పెరుగుతున్న సానుభూతితో కాంగ్రెస్ పరిస్థితి మెరుగుపడిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. 'కాంగ్రెస్ నుంచి అందరూ వెళ్లిపోయారనేది వాస్తవం కాదు, నాయకులు వెళ్లుండొచ్చు, కార్యకర్తలు, ఓటర్లలో మాత్రం ఎక్కువ మంది పార్టీతోనే ఉన్నారు' అని పుట్టపాక గ్రామానికి చెందిన ప్రవీణ్ అనే కార్యకర్త అభిప్రాయపడ్డారు. నారాయణపురం మండలంలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన అబ్బాస్ అనే యువకుడు మాట్లాడుతూ 'మొదటి నుంచి మా కుటుంబం కాంగ్రెస్‌తోనే ఉంది. గత ఎన్నికల్లో ఓటేసిన అభ్యర్థి పార్టీ మారారు. ఈ సారి నేను వేరే పార్టీకి ఓటేద్దామనుకొంటున్నా.. మా నాన్న మాత్రం కాంగ్రెస్‌కే వేస్తానంటున్నారు' అని తెలిపారు. ఈ మండలకేంద్రానికి చెందిన రైతు ఎట్టయ్య కూడా ఇలాంటి అభిప్రాయాన్నే వ్యక్తం చేశారు. 'మేం మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీనే. ఈ వయసులో ఇంకో పార్టీకి ఓటేయలేను. అయితే నా ఇద్దరు కొడుకులు మాత్రం ఇంకో పార్టీ అంటున్నార'ని చెప్పారు. ఇలా కాంగ్రెస్ ఓటుబ్యాంకు కొంత పక్కకు వెళ్లిపోగా, కొంత మిగిలి ఉంది. గత కొన్ని రోజులుగా పెరిగిన ప్రచారం, అభ్యర్థి ఓటర్ల దగ్గరకు వెళ్తున్న తీరుతో సంప్రదాయ ఓటు తిరిగి ఎక్కువ భాగం కాంగ్రెస్‌కు వచ్చే అవకాశం లేకపోలేదనే అభిప్రాయం వ్యక్తమైంది.

### ఆ ఎన్నికలకు మించిన ఖర్చు

ఈ ఎన్నికలో ప్రధాన పార్టీలు ధారాళంగా ఖర్చుచేస్తున్నాయి. ఇందులో రెండుపార్టీలు అత్యధికంగా వ్యయం చేస్తున్నాయి.అవి హుజూరాబాద్ ఉప ఎన్నికలో చేసిన ఖర్చును మించి ఇక్కడ చేసే అవకాశం ఉంది. నియోజకవర్గంలో ఇప్పటివరకు నాయకులను తమ వైపు తిప్పుకోవడానికి భారీగా చెల్లించారు. గ్రామాల్లో రోజూ దావత్‌లు ఏర్పాటు చేస్తున్నారు. ప్రదర్శనలకు, మీటింగులకు వెళ్తే డబ్బు, మద్యం, బిర్యానీ ఇస్తున్నారు.'ఇదంతా ఒక ఎత్తు, పోలింగు రోజున ఎవరెంత ఇస్తారో చూద్దాం. చెప్పినా ఓట్లు పడని నాయకులకే అంత ఇస్తే, ఓట్లేసే మాకు ఎంత ఇవ్వాలి' అంటూ కొందరు బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు. మరికొందరు మాత్రం అభివృద్ధి పనులు, పెరిగిన ధరలు, నిరుద్యోగం, తదితర అంశాల గురించి ప్రస్తావించారు. మరోవైపు బీఎస్పీ అభ్యర్థి తరపున ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. ఈ పార్టీ అభ్యర్థి పొందే ఓట్లు ఎవరికి నష్టం కలిగిస్తాయో చూడాల్సి ఉందన్న అభిప్రాయం కూడా చర్చనీయాంశంగా ఉంది. మొత్తమ్మీద మునుగోడు ఉప ఎన్నిక రాష్ట్రంలోని ప్రధాన రాజకీయపార్టీల భవిష్యత్తుకు సవాలుగా మారగా, నవంబరు మూడు న 2.41 లక్షల ఓటర్లు వీరి భవిష్యత్తు ఎలా ఉండబోతుందో చెప్పనున్నారు.




## మునుగోడులో బహిరంగ సభకు బయలుదేరిన బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి

వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 30. మునుగోడు నియోజకవర్గంలో చండూరు మండలం తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారి భారీ బహిరంగ సభకు ఆమనగల్ మున్సిపాలిటీ నుంచి టిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి అమంగల్ టిఆర్ఎస్ వైస్ ప్రెసిడెంట్ భాస్కర్ టిఆర్ఎస్ విఠయపల్లి రమేష్ పాల్గొనడం జరిగింది



## రాజగోపాల్‌రెడ్డిని బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిపించుకుంటామ్

రంగారెడ్డి హస్తినాపురం వార్త మిర్రర్ అక్టోబర్ 30: తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గంలోని బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మద్దతుగా చౌటుప్పల్ మండలం లోని మజీద్ గూడెం మరియు జై కేశారం గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగిందిదని బీజేపీ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్. అధ్యక్షులు రంగుల శంకర్ నేత అన్నారు. ఈసందర్భంగా మునుగోడు అభివృద్ధి కోసం రాజగోపాల్ రెడ్డి తన ఎమ్మెల్యే పదవిని త్యాగం చేయడంతో దాదాపు 84 మందికి పైగా ఎమ్మెల్యేలు 14 మంది మంత్రులు మునుగోడుకు వచ్చి మునుగోడు నియోజకవర్గంలో ఊరూరా వాడవాడలా తిరిగే విధంగా చేసినందుకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి మద్దతు నిలిచి మళ్లీ ఆయన్నే బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిపించుకుంటామని ధ్ధిమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ లోని బిజెపి మరియు వివిధ మోర్చాలలో వివిధ స్థాయిల్లో బాధ్యతలు కలిగిన నాయకులు సంతోష్ గుప్తా, జోగారావు, కమల్, సునీల్ నేత, రామ్ నాయక్, రాఘవేంద్ర చారి, సంగ గణేష్, ముచ్చర్ల యాదగిరి, వీర్ల బుజ్జి, బొమ్మ యాదగిరి, గజం శ్రీనివాస్, శ్రీదర్ తదితరులు పాల్గొనారు




## నన్ను గెలిపిస్తే ప్రజల పాత్ర గల ప్రజాస్వామ్య పాలన

**స్వతంత్ర అభ్యర్థి బాణాల ద్రోణాచారి**



యాదాద్రి వార్త మిర్రర్ : మునుగోడు ఉప.ఎన్నికల్లో తనను గెలిపిస్తే ప్రజాస్వామ్య పాలన తీసుకువస్తానని మునుగోడులో రచ్చబండ కార్యక్రమాలు మొదలు పెడతానని ఎప్పటికప్పుడు ప్రజల సమస్యల పరిష్కారం చూపుతానని వ్యవసాయ భూములు నివాస స్థలాల క్షేత్రస్థాయిలో రక్షణ. ధరణి మరియు ఇతర సమస్యల బాధితులకు అండగా ఉంటా అని అన్నారు మునుగోడు ప్రజల సేవే నా ధ్యేయం అన్నారు

## గిరిజనుల మద్దతుతోనే రాజగోపాల్ రెడ్డి ఘన విజయం సాధిస్తారు: బిజెపి నేత కేతావత్ కిషన్



యాదాద్రి వార్త మిర్రర్ : మునుగోడు ఉప ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గిరిజనుల మద్దతుతోనే ఘనవిజయం సాధిస్తారని అన్నారు రాజగోపాల్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న ప్రభుత్వం సహకరించకపోయినా సుశీలమ్మ ఫౌండేషన్ గిరిజనులకు ఎన్నో సహాయ సహకారాలు అందించిందని ఎన్నో కుటుంబాలను నిలబెట్టిం దని గిరిజనులంతా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని తెలిపారు



## సీఎం సభకు భారీ జనాన్ని సమీకరించిన సంస్థాన్ సర్పంచ్ సికీలా మెట్ల శ్రీహరి

యాదాద్రి వార్త మిర్రర్ : మునుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా చండూరు మండలం బంగారు గడ్డలో సీఎం కేసీఆర్ సభకు యువతని మహిళలని గ్రామ ప్రజలను చైతన్యపరిచి స్వచ్ఛందంగా సభకు భారీ సంఖ్యలో జనాన్ని తరలించిన సర్పంచ్ శ్రీహరి



## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తో కలిసి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఇంటింటి ప్రచారం

కుత్బుల్లాపూర్, వార్త మిర్రర్ మునుగోడు ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా చౌటుప్పల్ మండలం లోని జైకేసారం గ్రామంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తో కలిసి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీజేపీ అభ్యర్థి కోమటి రాజగోపాల్ రెడ్డి కమలం పువ్వు గుర్తుకి ఓటేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్తించారు.



## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు

కుత్బుల్లాపూర్ వార్త మిర్రర్ మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు సమక్షంలో మునుగోడు నియోజకవర్గం కొయ్యలగూడెం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం నర్సింహ తన అనుచరులతో కలిసి బీఆర్ఎస్ లో చేరారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ మునుగోడులో ఎవరూ ఊహించని భారీ మెజారిటీతో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలువబోతున్నారని అన్నారు. గడ్డం నర్సింహా మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులమై బీఆర్ఎస్ లో చేరామని తెలిపారు. భవిష్యత్ లో కేసీఆర్ సేవలు దేశానికి అవసరమన్నారు. ఈకార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నూతన చేరికలు రమావత్ రమేష్ నాయక్

దేవరకొండ అక్టోబర్ 30 వార్త మిర్రర్ : మునుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా సంస్థాన్ నారాయణపూర్ లో జరిగిన బహుజనుల ఆత్మగౌరవ సభలో దేవరకొండ నియోజకవర్గం ఇంచార్జ్ రామావత్ రమేష్ నాయక్ ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు సంబంధించిన నాయకులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వారిని పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు..ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు ఎర్ర కృష్ణ జాంబవ్ ఉపాధ్యక్షులు పొట్టెపాకు మురళీకృష్ణ ప్రధాన కార్యదర్శి అంజనేయులు యాదవ్ మండల నాయకులు శ్రీరాములు, శ్రీధర్,ధర్మపురం శ్రీనివాస్, మొదిగోండ మొగిలి, శ్రీకాంత్, రమేష్ నాయక్, నరేష్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## భారత్ జోడో యాత్రలో మహిళలు కదం తొక్కాలి మహిళా కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశంలో కాట శ్రీనివాస్ గౌడ్

కుత్బుల్లాపూర్, వార్త మిర్రర్ పటాన్ చెరు నియోజకవర్గం : తెలంగాణ లో కొనసాగుతున్న రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర వచ్చే నెల 2న పటాన్ చెరు నియోజకవర్గానికి చేరనున్న సందర్భంగా పటాన్ చెరు నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ ముఖ్య నాయకులతో పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ వారి సతీమణి సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ వారి నివాసంలో సమావేశం అయ్యారు. వారు మాట్లాడుతూ భారత్ జోడో యాత్రలో మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని యాత్రను విజయవంతం చేయాలని కోరారు.

## దేవరకొండ క్రికెట్ క్రీడాకారుడు, కామెంట్రీ మహమ్మద్ జావిద్ మృతి



దేవరకొండ అక్టోబర్ 30 వార్త మిర్రర్ : దేవరకొండ పట్టణానికి చెందిన మహమ్మద్ జావిద్ (27)ఆదివారం సాయంత్రం చికిత్స పొందుతూ మృతి చెందారు. వివరాల్లోకెళ్తే గత నాలుగు రోజుల క్రితం కొండమల్లేపల్లి గ్రామంలో సాయంకాల వేళ జావిద్ ప్రయాణిస్తున్న ద్విచక్రహనాన్ని ఎదురుగా వస్తున్న మరో ద్విచక్ర వాహనం బలంగా ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయయ్యి. మహమ్మద్ జావిద్ కి తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తీసుకెళ్లారు. ఆదివారం నాడు మహమ్మద్ జావిద్ మరణించినట్లు డాక్టర్లు దృవీకరించారు. జావిద్ మంచి క్రికెట్ కీరకారుడు, క్రికెట్ కామెంట్రీ కి మంచి పేరు ప్రఖ్యాతలను సంపాదించుకున్నాడు. మహమ్మద్ జావిద్ మరణంతో దేవరకొండ పట్టణంలో క్రీడాకారులు, పలువురు అభిమానులు సంతాపం వ్యక్తం చేశారు.



## ఆర్థికసహాయం అందించిన నాగుర్ల యువసేన నాయకులు

పరకాల : వార్త మిర్రర్ : హనుమకొండ జిల్లా నడికూడ మండలంకు చెందిన బండ్ల తిరుపతమ్మ ఇల్లు ఇటీవల అగ్ని ప్రమాదంలో పూర్తిగా ఇల్లు కాలిపోయింది. ఈ విషయం తెలుసుకున్న రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు నాగూర్ల యువసేన నాయకులు పరామర్శించి తగిన ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో నాగుర్ల యువసేన నాయకులు వరికెల కిషన్ రావు, లోకటి నగేష్,ముదిరాజ్ సంఘం సొసైటీ చైర్మన్ తాళ్ల శ్యామ్ రాజ్, గోనెల మహేష్ ,తాళ్ల అనిల్, రాకేష్, వైనాల సారయ్య , తాళ్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఉపసర్పంచ్ లోడంగి సత్యం అనారోగ్యంతో మృతి



చిట్యాల వార్తా మిర్రర్: చిట్యాల మండలం నేరడ గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ లొడంగి సత్యం (43) అనారోగ్యం కారణంగా మృతి చెందడం పట్ల సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్,అవిశెట్టి శంకరయ్య లు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. నేరడ గ్రామంలో సత్యం మృతదేహానికి పూలమాల వేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపసర్పంచ్ గా వారు చేసిన సేవలను గుర్తు చేశారు. సత్యం కు భార్య,ఒక కుమార్తె ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు కల్లూరి కుమార స్వామి,కందగట్ల గణేష్,మాజీ సర్పంచ్ వడ్డేపల్లి ఎల్లయ్య, కల్లూరి లక్మయ్య,శత్రజ్ఞ,అంజయ్య,బిక్షం తదితరులు పాల్గొన్నారు.



## ఆమనగల్లో అంగరంగ వైభవంగా సదరు పండుగ

### ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

### అమనగల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్



ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 30 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమంగల్ మున్సిపాలిటీ పరిధిలో శ్రీ కృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో సదరు సమ్మేళనం అంగరంగ వైభవంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్. అమంగల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్. సేవా సంఘం అధ్యక్షుడు పాపిశెట్టి రాము. అమంగల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి. తలకొండపల్లి బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సీఎల్ శ్రీనివాస్ యాదవ్. రైతు సమన్వయ అధ్యక్షుడు నిట్ట నారాయణ. శ్రీకృష్ణ యాదవ సంఘం అధ్యక్షులు కార్యకర్తలు ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి పథంలో మర్రిచెట్టు గ్రామపంచాయతీ

### దేవరకొండ నియోజకవర్గం లో అన్ని గ్రామాలకు ఆదర్శంగా నిలిచిన మర్రిచెట్టు తండా

### జాతీయ అవార్డు ఉత్తమ సర్పంచ్ గా మర్రిచెట్టుతండా శ్రీను నాయక్



దేవరకొండ అక్టోబర్ 30 వార్తా మిర్రర్ : నల్గొండ జిల్లా దేవరకొండ మండలం మర్రిచెట్టుతండా గ్రామ సర్పంచ్ నేనావత్ శ్రీను నాయక్ కి ఆదివారం హైదరాబాద్ లోని నాచారం నందు బి ఏస్ ఏ నేషన్ ఆఫీస్ (బాహుజన సాహిత్య అకాడమీ ) ఛైర్మెన్ నల్ల రాధాకృష్ణ ఉత్తమ సర్పంచ్ గా నేషనల్ అవార్డు కు ఎంపికైనట్టు ఎలక్షన్ పత్రాన్ని వారి చేతుల మీదుగా సర్పంచ్ శ్రీను నాయక్ కి అందచేశారు. సర్పంచ్ శ్రీను నాయక్ మాట్లాడుతూ దేవరకొండ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ సహకారం తో గ్రామాన్ని 100 శాతం అభివృద్ధి చేశామని,గ్రామంలో 100 శాతం మరుగుదొడ్లు, నిర్మాణము,ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు ,తడిచెత్త-పొడిచెత్త సేకరించి వర్మీ కంపోస్టు ఎరువు తయారు చేయడం ,పచ్చదనం-పరిశుభ్రత ,సీసీ రోడ్ల నిర్మాణం, పల్లెప్రకృతి వనం ,మొక్కల పెంపుదల ,పల్లెప్రగతి తదితర కార్యక్రమాల్లో 100 శాతం అభివృద్ధి సాదించినందుకు గాను బహుజన సాహిత్య అకాడమీ (బిఎస్ఏ) నేషనల్ సంస్థ వారు గుర్తించి మర్రిచెట్టుతండా గ్రామపంచాయతీ కి ఉత్తమ సర్పంచ్ నేషనల్ అవార్డుకు ఎంపిక చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. దేవరకొండ నియోజకవర్గంలో ఉన్న గ్రామ పంచాయతీలలో మర్రిచెట్టు తండ ఆదర్శంగా నిలవడం చాలా అభినందనీయ విషయమని నాకు సహకరించిన గ్రామ పెద్దలకు గ్రామ ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. నూతనంగా ఏర్పడిన మర్రిచెట్టు తండా గ్రామపంచాయతీ ని మొదటి సర్పంచిగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడానికి నా సాయశక్తుల కృషి చేస్తానని ఇంకా మంచి కార్యక్రమాలు చేపడతానని ఆయన తెలిపారు.. నవంబర్ 13 వ తేదీన రాజధాని న్యూ ఢిల్లీలో జరిగే ఆల్ ఇండియా బహుజన రైటర్స్ 3వ నేషనల్ కాన్ఫరెన్స్ సందర్భంగా ఉత్తమ సర్పంచ్ నేషనల్ అవార్డును అంద చేయనున్నట్లు వారు తెలిపారు.ఈ ఉత్తమ సర్పంచ్ నేషనల్ అవార్డు కు ఎంపిక చేసిన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి,అంబేద్కర్ నేషనల్ అవార్డు గ్రహీత బుర్రి వెంకన్న,సంస్థ చేయిర్మెన్ నల్ల రాదకృష్ణ కి, గ్రామ ప్రజలకు,కృతజ్ఞతలు తెలియజేశారు.

# నారయ్య మృతి సిపిఐ పడమటి పల్లి గ్రామ శాఖకు తీరని లోటు

### సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి



దేవరకొండ అక్టోబర్ 30 వార్తా మిర్రర్ :: దేవరకొండ మండలం పడమటి పల్లి గ్రామ సిపిఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ పుప్పాల నారయ్య (వయస్సు 70సం) అనారోగ్యంతో బాధపడుతూ ఈరోజు మరణించడం జరిగింది వారి భౌతికకాయంపై ఎర్రజెండా కప్పి, పూలమాలలు వేసి నివాళులర్పించిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి అనంతరం ఆయన మాట్లాడుతూ.... సిపిఐ పడమటిపల్లి గ్రామ శాఖ కార్యదర్శిగా,దేవరకొండ మండల వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శిగా, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులుగా బాధ్యతలు నిర్వహించిన కామ్రేడ్ నారయ్య పార్టీ ఇచ్చిన అన్ని కార్యక్రమాలను బాధ్యతతో నిర్వహించే వారు ఎన్ని ఇబ్బందులు వచ్చిన తట్టుకొని తన ఆరోగ్యం సహకరించినంత వరకు పార్టీ కోసం పని చేసిన నారయ్య మృతి తీరని లోటు అని వారు అన్నారు అనంతరం వారి కుటుంబ సభ్యులకు పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ మండల కార్యదర్శి పార్లపల్లి కేశవరెడ్డి, గ్రామ శాఖ కార్యదర్శి పల్లా రంగారెడ్డి, సర్పంచ్ కిన్నెర యాదయ్య, మండల కార్యవర్గ సభ్యులు గంగిడి రాంరెడ్డి, వలమల్ల ఆంజనేయులు, జక్క మాధవరెడ్డి, పల్లా సంజీవరెడ్డి, కాటం గోవర్ధన్,దాసరి కోటయ్య, చింతపల్లి ఫుల్లయ్య,కడారి రాములు, జూలూరి జ్యోతిబసు, ఉడుత జంగయ్య, సంకేపల్లి మోహన్ రెడ్డి, ఓడవల్లి యాదగిరి, దాసరి రాములు, వెంకటేశ్వర్లుబొడ్డుపల్లి అంజయ్య,ఉస్మాన్, తదితరులు పాల్గొన్నారు...

## జువ్వాడి నర్సింగ్‌రావు ఆధ్వర్యంలో జోడో యాత్రకు తరలివెళ్లిన నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 30 : మునుగోడు ఎన్నికల భాగంగా ఉపఎన్నికల్లో నాంపల్లి మండలం లోని పలు గ్రామాల్లో ఇంచార్జ్ గా వ్యవహరిస్తున్న కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు.అధ్వర్యంలో రాహుల్ గాంధీ. చేపడుతున్న జోడో యాత్ర కి 50 బస్సు లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తరలివెళ్లిన్నారు.ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్. మునుగోడు ఉప ఎన్నికల నాంపల్లి మండలంలోని పలు గ్రామాలకు ఇంచార్జ్ గా వ్యవహరిస్తున్న జువ్వాడి నర్సింగ్ రావు, మాట్లాడుతు దేశంలో పలు మార్పులు రావాలని పెదోడు ధైర్యం బ్రతకాలని.పేద ప్రజలకు మంచి జరగాలనే చేస్తున్న పాదయాత్ర కు కాంగ్రెస్ పార్టీ కంచుకోట ఎంతో మంది పోరాట యోధులు జన్మించిన నేల నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గ%శీ% నుండి జోడో యాత్ర కు వెళ్ళడం నాకు గర్వంగా ఉందని అన్నారు. రాహుల్ గాంధీ గారు చేస్తున్న పాదయాత్ర వల్ల రాబోయే రోజుల్లో దేశంలో పలు సంచనాలు జరగడం ఖాయమని అన్నారు.రాహుల్ గాంధీ పాదయాత్ర వస్తున్న స్పందన చూసి టీవీలలో ప్రసారం చేస్తున్న పలు మీడియా సంస్థ మీద ఈడీ దాడులు చెపిస్తున్న ప్రభుత్వం ఈ బీజేపీ ప్రభుత్వం అని జువ్వాడి నర్సింగ్ రావు అన్నారు. మీరు టీవీల్లో ప్రసారాల ను ఆపగలరు గాని రాహుల్ గాంధీ గారి మీద ప్రజలు చూపించే ప్రేమ.అభిమానం ఆపలేరు అని జువ్వాడి నర్సింగ్ రావు అన్నారు.అదే విధంగా తెలంగాణ లో ముగిసేలోగా మునుగోడు ఎన్నిక ఫలితం వస్తుంది అని ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి రాహుల్ గాంధీ కి బహుమానంగా ఇవ్వాలని అందుకు కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్తస్థాయి నుండి పెద్ద నాయకుల వరకు ప్రతి ఒక్కరు కష్టపడాలని అన్నారు.మన గెలుపుకు ఈ చివరి రెండు రోజులు ఏ అతి ముఖ్యం అని అన్నారు. జోడో యాత్ర కు మద్దతుగా తరలి వస్తున్న ప్రతి కార్యకర్తకు.నాయకులకు. రాహుల్ గాంధీ, అభిమానులకు ప్రతి ఒక్కరికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నాను అని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు,అన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ నుండి టీపీసీసీ నేత జువ్వాడి కృష్ణ రావు.టీపీసీసీ డెలిగెట్ మెబంర్ ఎల్లాల జలపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు...

# రాష్ట్రంలో అవినీతి పరిపాలనను సాగనంపాలి : వైఎస్ షర్మిల



వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 30 : జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణం లో పాదయాత్రలో రాష్ట్రములో అవినీతి పాలనను సాగనంపాలని , తెలంగాణ ముఖ్య మంత్రి కేసీఆర్ అభివృద్ధిని మరిచి అవినీతి పాలన కొనసాగిస్తున్నారని వైయస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపించారు . ప్రజా ప్రస్థానం పాద యాత్రలో భాగంగా ఆదివారం సాయంత్రం కోరుట్ల లో జరిగిన బహిరంగ సభలో ఆమె ప్రసంగించారు . ఐదు సంవత్సరాల క్రితం రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి సుపరిపాలన కొనసాగిందన్నారు . పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో నిలిచారన్నారు . నేడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ చూసినా కేసీఆర్ పాలన అవినీతి పాలను కొనసాగుతుందన్నారు . పిట్టకథలు చెప్పి అధికారం చేపట్టిన కేసీఆర్ . ముత్యంపేట చక్కెర ఫ్యాక్టరీ మూసివేసి రైతులను నట్టేట ముంచారన్నారు . అధికారం చేపట్టిన 100 రోజుల్లో ఫ్యాక్టరీని తెరిచి ప్రభుత్వపరం చేస్తామని మాటిచ్చిన వారు , మాటలు నీటి మూటలయ్యాన్నారు . కోరుట్లను అభివృద్ధి పరచడంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఎంతో ప్రాధాన్యం ఇచ్చారన్నారు . వైయస్సార్ హయాంలో రైతులు పండించిన పసుపు క్వింటలకు ధర రూ 22 వేలు ఉంటే నేడు పసుపు క్వింటాల్ కు పసుపు ధర రూ 6 వేలు కు దిగి పొడి పోయిందన్నారు . కేసీఆర్ పాలన స్వంత లాభం కొంత మేలు అన్న చందంగా సాగుతుందన్నారు . రాష్ట్రంలో ఎమ్మెల్యేల అవినీతి బయటపడకుండా రహస్యంగా సీబీఐ రాష్ట్రంలో రాకుండా రహస్యంగా జీవోలో జారి చేస్తున్నారని , మునుగోడును అభివృద్ధిని మరిచి బై ఎలక్షన్ లు వచ్చాయని అభివృద్ధి చేస్తామని హామీలివ్వడం హాస్యాస్పదమన్నారు . అధికారంలో ఉన్న టీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో అభివృద్ధిని మరిచి కొన్ని గ్రామాలను సిగ్గు లేకుండా గ్రామాలను దత్తత తీసుకోవడం ఏమిటని ప్రశ్నించారు . రాష్ట్రంలో టీఆర్ఎస్ దిక్కుమాలిన పాలన బంగారు తెలంగాణ అని చెబుతున్న రాష్ట్రంలో నేడు నిరుద్యోగులు , రైతులు , ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు . ఇదేనా బంగారు తెలంగాణ నా అని ప్రశ్నించారు . బంగారు తెలంగాణాను కేసీఆర్ చేతిలో పెడితే రూ . 4 లక్షల కోట్ల అప్పు చేశారన్నారు . టీఆర్ఎస్ పార్టీ బ్యాంక్ అకౌంట్లో 860 కోట్ల ఉన్నాయని , నేడు విమానాలు కొనుగోలు చేస్తున్నారని , ఇంత డబ్బు ఎక్కడిదని సూటిగా ప్రశ్నించారు . పేదలకు కష్టమొస్తే ఆదుకునే వారు లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు . కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తిగా జరిగిందని , తెలంగాణలో ప్రజల పక్షాన అవినీతి జరిగిందని , పోరాడేందుకు వైఎస్సార్ తెలంగాణ పార్టీ స్థాపించడం జరిగిందన్నారు . రాష్ట్ర ప్రజల సమస్యల పరిష్కారం కోసం తాను పాదయాత్ర చేపట్టానన్నారు . ఓటు అనేది మీ చేతిలో ఉన్న ఆయుధమని , అలాంటి ఆయుధంతో రానున్న ఎన్నికల్లో ప్రజల సంక్షేమం కోసం పని చేసే వారిని ఎన్నుకోవాలన్నారు .

## శ్రీ వెంకటేశ్వర ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10,000 ఆర్థిక చేయూత



హుజూర్ నగర్ అక్టోబర్ 30 వార్త మిర్రర్ ప్రతినిధి : హుజూర్ నగర్ పట్టణానికి చెందిన సమాజ సేవకుడు దగ్గుపాటి బాబురావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా ఆదివారం అతనినీ పరామర్శించి శ్రీ వెంకటేశ్వర ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ. 10,000 ఆర్థిక సహకారాన్ని ఆదివారం అందించారు. ఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర పౌండేషన్ చైర్మన్ డాక్టర్ రావూరి శివప్రసాద్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన దగ్గుపాటి బాబురావు డి ఎస్ ఆర్ ట్రస్ట్ ద్వారా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు అందిస్తూ ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలుకు తీవ్ర గాయాల పాలై డాక్టర్ల సలహా మేరకు 4 నెలలపాటు బెడ్ రెస్ట్ తీసుకుంటుండగా విషయం తెలుసుకున్న శ్రీ వెంకటేశ్వర పౌండేషన్ ఆధ్వర్యంలో తమ వంతు గా అతని కుటుంబానికి తమ సంస్థ ద్వారా ఆర్థిక చేయూతనందించమన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర ఫౌండేషన్ సభ్యులు వేముల నర్సయ్య అద్దంకి పవన్ కుమార్ పాల్గొన్నారు



## ఐక్యత ఫౌండేషన్ అధినేత సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి కుమారుడి పుట్టినరోజు వేడుకలు

ఆమనగల్ వార్తా మిర్రర్ న్యూస్ అక్టోబర్ 30 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధి ఆమనగల్ పట్టణంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మొదటి కుమారుడు సుంకిరెడ్డి విహాన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వారి అభిమానులు కార్యకర్తలు మిత్రులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా సెలబ్రేషన్స్ చేసుకున్నారు ఈ కార్యక్రమంలో కల్వకుర్తి నియోజకవర్గం లోని వివిధ మండలాల అభిమానులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది



## ఘనంగా జరిగిన బిజెపి బైక్ ర్యాలీ

రంగారెడ్డి వార్త మిర్రర్ అక్టోబర్ 30: చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామం లో బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మద్దతుగా దాదాపు 150 బైకులతో ర్యాలీ నిర్వహించినట్టు బిజెపి జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు కరిమికొండ అశోక్ తెలియజేశారు. ఈ ర్యాలీ కొయ్యలగూడెం నాగారం అల్లాపురం పీపుల్పహాడ్ గ్రామాల మీదుగా నిర్వహించినట్లు అశోక్ అన్నారు ఈ కార్యక్రమంలో కొయ్యలగూడెం మాజీ సర్పంచ్ గడ్డం నరసింహ జెల్ల పాండు ఇమ్మడి ఈశ్వర్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు



## వృద్ధురాలికి ఆర్థిక సాయం అందించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 30 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండల కేంద్రానికి చెందిన చాకలి కాశమ్మ తన కాలు పాదానికి గాయమైబాధపడుతున్న కాశమ్మకు ఐక్యతా ఫౌండేషన్ అండగా నిలిచింది ఇటీవిషయాన్ని సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్ ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ ఎన్నారై సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి దృష్టికి తీసుకుపోవడంతో రాఘవేందర్ రెడ్డి సమకూర్చిన 5000రూపాయల ను బాధితురాలు కాశమ్మ కు ఆదివారం ఫౌండేషన్ సభ్యులు రాహుల్ నాయక్ మహేష్ తో కలిసి ఎర్ర శ్రీను ముదిరాజ్ బాధితురాలికి అందించారు అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు కార్యక్రమంలో రాకేశ్ తో పాటు తదితరులు ఉన్నారు



## భక్త మార్కండేయ దేవాలయానికి ఒక లక్ష 200 వేల రూపాయలు విరాళం అందించిన యాదగిరి నరసమ్మ దంపతులు

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 30 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధి లో ఆమనగల్లు శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో గదినిర్మాణమును చేపట్టుటకు విశాల హృదయంతో ముందుకు వచ్చిన రిటైర్డ్ కుల బాంధవుడు శ్రీ ఏల. యాదగిరి నర్మదమ్మ దంపతులు మరియు వారి కుమారుడు శివప్రసాద్, విజయలక్ష్మి దంపతులు రూ.1,20,000/- ఒక లక్ష ఇరవై వేలు విరాళము ప్రకటించారు. అందులో భాగంగా ఈరోజు ఉదయం ఏడు గంటల 30 నిమిషములకు కొబ్బరికాయలు కొట్టి నిర్మాణము ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మండల పద్మశాలి సంఘ అధ్యక్షులు ఎంగలి బాలకృష్ణయ్య మున్సిపాలిటీ వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్య ఉపాధ్యక్షులుఅప్పం శ్రీను కార్యదర్శి అవ్వారి శివలింగం కోశాధికారి గాజుల సత్య రాములు యువజన సంఘం అధ్యక్షులు మామిడి శెట్టి రవి కార్యదర్శి పున్న వెంకటేష్ కోశాధికారి చెరుకు రవి కుల బంధువులు మసను గిరి.పున్న శ్రీను, సిరందాస్ జగదీష్, చెరుకు యాదగిరి, సత్యం పాల్గొన్నారు.



## సదరు పండుగ సమ్మేళనం

## అమంగల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్ పిఎసిఎస్ డైరెక్టర్ ఎనుమల్ల రమేష్



వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 30 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలో ఆమనగల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్ ఆధ్వర్యంలో సదర్ పండుగ సమ్మేళనం జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో చిన్నారులు వాళ్ళ నృత్య అలంకరణలో ఆటపాటలతో దున్నపోతుల ఆటలతో సందడి చేయడం జరిగింది

# రావిచెడు గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

## మునుగోడు ఉప ఎన్నికల ప్రచారానికి భారీ ర్యాలీగా బయలుదేరిన టిఆర్ఎస్ నాయకులు

కడ్తాల్ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 30 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలంలోని రావిచెడు గ్రామంలో రావిచెడు గ్రామ కమిటీ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామీణాభివృద్ధి స్టాండింగ్ కమిటీ జిల్లా సభ్యులు కడ్తాల్ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు కంబాలపల్లి పరమేశ్, ఉమ్మడి ఆమనగల్ పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్, జిల్లా రైతు సమన్వయ సమితి కమిటీ డైరెక్టర్ బాచిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు జోగు వీరయ్య పాల్గొన్నారు అనంతరం మండల పార్టీ అధ్యక్షుడు పరమేశ్ రిబ్బన్ కట్ చేసి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం భారీ ర్యాలీగా మండలాన్ని చేరుకున్న మండల స్థాయి నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి మునుగోడు ఉప ఎన్నికల ప్రచారానికి బయలుదేరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు బొప్పిడి గోపాల్, లచ్చిరాం నాయక్, మంజుల చంద్రమౌళి, సర్పంచులు లక్ష్మీ నరసింహారెడ్డి, యాదయ్య, సులోచన



సాయిలు, భారతమ్మ నరసింహ గౌడ్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు బాలకృష్ణ, ఉపసర్పంచులు వెంకటేష్, వినోద్ వార్డు సభ్యులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, పార్టీ నాయకులు, యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## కౌన్సిలర్ ఫణి కుమారి పుట్టిన రోజు సందర్భంగా వేడుకలు

హుజూర్ నగర్ అక్టోబర్ 30 వార్త మిర్రర్ ప్రతినిధి : హుజూర్ నగర్ పట్టణ టిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి 10వ వార్డు కౌన్సిలర్ గూండా ఫణి కుమారి పుట్టినరోజు సందర్భంగా పట్టణ కమిటి ఆధ్వర్యం లో పట్టణ పార్టీ కార్యాలయంలో కేక్ కటింగ్ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి పట్టణ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్ గౌడ్, గ్రంధాలయం చైర్మెన్ పిన్నేని సంపత్, కౌన్సిలర్ లు జంక్కుల శంభయ్య, ములకలపల్లి రాంగోపి, మాజి కౌన్సిలర్ మీసాల కిరణ్ కుమార్, మలిదశ ఉద్యమ కారుడు యడ్ల విజయ్, వార్డు అధ్యక్షులు సాయిరాం గౌడ్, పెద్ది పుష్పా, పట్టణ ఎస్సి కమిటీ ఉపాధ్యక్షులు పాల్వాయి గమానియేలు, యువజన నాయకులు జనిగ వినయ్, మెరిగ సాయి, చిలకరాజు నరేష్, బాల సైదా, మహిళా కమిటీ నాయకులు ఈసం రత్న శ్రీ, శ్రీపాద అర్చనా దేవి మిత్రులు అన్ని అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు శుభాకాంక్షలు తెలియజేసారు.





## కుటుంబ సభ్యులతో ఆర్యవైశ్యుల తీర్థయాత్రలు

వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల : కోరుట్ల పట్టణానికి చెందిన కేరళ గ్రూపు సభ్యులు 30 మంది ఆర్యవైశ్యులు కలిసి కర్ణాటకలోని బీదర్ జల నరసింహస్వామి , మరియు గానుగాపూర్ లోని శ్రీ దత్తాత్రేయ స్వామి దర్శనమునకు వెళ్లి రావడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కోరుట్ల పట్టణానికి చెందిన పలువురు వ్యాపారస్తులు మరియు ఉద్యోగులు వారి వారి కుటుంబాలతో పాల్గొని ఆనందముగా పాల్గొని పుణ్య క్షేత్రాల దర్శనం విజయవంతం చేసుకున్నారు.ఇలాంటి కార్యక్రమాలు సభ్యుల మధ్య భక్తి భావాల్ని, ఐకమత్యాన్ని ,అనుబంధాలను పెంపొందింప చేస్తాయని గ్రూప్ సభ్యులు తెలియచేశారు.ఈ యాత్రలో నీలి కాశీనాథం గారు ,పడిగెల శ్రీనివాస్ , అల్లాడి మహేష్. ,మానుక శ్రీనివాస్ , పొద్దుటూరి జలంధర్ , నీలి శ్రీనివాస్ , మేడి కిషన్ , కూరగాయల శ్రీహరి, శక్కరి వెంకటేశ్వర్లు, కొత్త వాసు , కొత్త గణేష్ , లింగ ఉదయ గారు మోటూరి రమేష్ గార్లు పాల్గొన్నారు

# బీ టౌన్‌లో..టాలీవుడ్ తారలు

టాలీవుడ్ చిత్రాలు బాలీవుడ్ బాక్సాఫీస్ రికార్డులను తిరగరాస్తున్నాయి. తెలుగు కథానాయకులు పాన్ ఇండియా స్టార్లుగా వెలిగిపోతున్నారు.తెలుగు దర్శకులకు బీటౌన్‌లో రెడ్‌కార్పెట్ స్వాగతం లభిస్తున్నది.అదేజోరులో టాలీవుడ్ ఒంపుసొంపులు ఇప్పుడు బాలీవుడ్‌కు ఇంపుగొలుపుతున్నాయి. ఏండ్లుగా తెలుగువారిని అలరించిన మేటి తారలు హిందీ సినిమాల్లో తళుక్కుమంటున్నారు. నటనకు అవకాశం ఉన్న పాత్రలు అడక్కుండానే వచ్చి వరిస్తున్నాయి. టాలీవుడ్ స్టార్ హీరోయిన్లు సమంత, రశ్మిక, తమన్నా, నయనతార ఇప్పుడు బాలీవుడ్ సెలెబ్రిటీ హోదాను అందుకుంటున్నారు.

ఒక్కసారి ఫ్లాష్‌బ్యాక్‌లోకి వెళ్తే.. టాలీవుడ్‌లో పుట్టి బాలీవుడ్‌ను ఊపేసిన తారలు ఎందరో కనిపిస్తారు. టాకీలు మొదలైన తొలినాళ్ల నుంచీ ఈ సంప్రదాయం కొనసాగుతూనే ఉన్నది. 1950లో 'సుందరాంగ మరువగలేనోయ్ రావేలా..' అంటూ తన అందచందాలతో అలరించిన వైజయంతీమాల తర్వాత హిందీ చిత్రరంగంలో తిరుగులేని తారగా ఎదిగింది. 'రోజులు మారాయి' సినిమాలో 'ఏరువాకా సాగారో రన్నో చిన్నన్నా..' పాటలో తరాలు మారినా గుర్తుండిపోయే అభినయాన్ని ప్రదర్శించిన నటి వహీదా రెహమాన్. తర్వాత ఒకట్రెండు తెలుగు, తమిళ సినిమాల్లో కనిపించినా.. బాలీవుడ్‌కేగి ఒక ట్రెండ్ సృష్టించింది. అలనాటి జమున, గీతాంజలి.. వారి సమకాలీన నటీమణులెందరో హిందీ సినిమాల్లో మెప్పించారు. శ్రీదేవి, జయప్రద దక్షిణాది చిత్రాల్లో బిజీగా ఉంటూనే, హిందీ సినిమాల్లో తమదైన ముద్రవేశారు. తర్వాత చాలారోజులు టాలీవుడ్ భామలు బాలీవుడ్ వైపు కన్నెత్తి చూసే ప్రయత్నం చేయలేదు. బాలీవుడ్ కథా నాయికలే తరచూ తెలుగు సినిమాల్లోనూ నటిస్తూ వచ్చారు. పాత సంప్రదాయానికి తెరతీస్తూ బాలీ



### చూపే సింగారమాయెనే..

'పుష్ప' సినిమా అల్లు అర్జున్ గ్రాఫ్ ఎంతగా పెంచిందో.. అందులో శ్రీవల్లిగా నటించిన రశ్మిక మందన్నకూ అంతే పేరు తెచ్చింది. ఆరేండ్ల కిందట సినిమాల్లోకి వచ్చిన ఈ కూర్గ్ బ్యూటీకి ఇప్పుడు గోల్డెన్ టైమ్ నడుస్తున్నది. ఇన్నాళ్లూ దక్షిణాదికే పరిమితమైన రశ్మిక 'నా సామి..రారా సామి..' స్టెప్పుతో హిందీ జనాలనూ ఉర్రూతలూగించింది. దీంతో పెద్దగా ప్రయత్నం చేయకుండానే బాలీవుడ్ సినిమా ఛాన్స్ కొట్టేసింది. హిందీలో మొదటి అవకాశం బిగ్ బి అమితాబ్‌బచ్చన్ సినిమా కావడం ఆమె డిమాండ్‌ను తెలియజేస్తున్నది. 'గుడ్ బై' సినిమాతో బాలీవుడ్‌లో అరంగేట్రం చేసిన రశ్మిక 'ఇక మీదట తరచూ హిందీ సినిమాల్లో కనిపిస్తా' అని ప్రకటించింది కూడా! ఆ చిత్రంలో అమితాబ్ కూతురిగా పరిణతి కలిగిన నటన ప్రదర్శించి అందరి ప్రశంసలూ అందుకున్నది. బాక్సాఫీస్ దగ్గర కూడా సినిమా విజయవంతం కావడంతో బాలీవుడ్ దర్శక, నిర్మాతలు రశ్మిక కాల్షీట్లు హాట్ కేకుల్లా కొనేస్తున్నారు. తాజాగా హిందీలో రెండు సినిమాల్లో నటిస్తున్నది. సిద్ధార్థ్ మల్హోత్రతో 'మిషన్ మజ్ను', రణ్‌బీర్ కపూర్‌తో 'యానిమల్' సినిమాలో స్క్రీన్ షేర్ చేసుకుంటున్నది. మరోవైపు పుష్ప 2తోపాటు మరిన్ని తెలుగు సినిమాల్లో నటిస్తూ బిజీబిజీగా ఉందీ కన్నడ కస్తూరి.

### సడెన్ సర్‌ప్రైజ్

'ఏ మాయ చేసావే' సినిమాతో వెండితెరకు పరిచయమైన సమంత పుష్కర కాలంగా మాయ చేస్తూనే ఉంది. అందం, అభినయంతో టాప్ హీరోయిన్‌గా నిలిచింది. ఈగ, రంగస్థలం, యూ టర్న్, ఓ బేబీ వంటి సినిమాలు ఆమెను అగ్రతారగా నిలబెట్టాయి. పెండ్లి తర్వాత జరిగిన పరిణామాలు కొంత కుంగదీసినా నటిగా వెనక్కి తగ్గలేదు. దక్షిణాదిలో టాప్‌గేర్‌లో ఉన్న సమంతను ఉత్తరాది ప్రేక్షకులకు చేరువ చేసింది మాత్రం 'ఫ్యామిలీమ్యాన్-2' వెబ్‌సిరీసే. ఎల్‌టీటీఈ సానుభూతిపరురాలిగా ఆమె అభినయం విమర్శకుల ప్రశంసలు అందుకుంది. అంతేకాదు సమంత ఇన్‌స్టాగ్రామ్ ఫాలోవర్ల సంఖ్య కూడా అమాంతం పెరిగింది. తాజాగా

వరుణ్‌ధావన్‌తో 'సిటాడెల్' చిత్రంలో నటిస్తున్నది. దీంతోపాటు ఆమె నటించిన బృందావనం, సన్నాఫ్ సత్యమూర్తి తదితర సినిమాల డబ్బింగ్ వెర్షన్లు ప్రైవేట్ చానల్స్‌లో ప్రసారం అవుతుండటం కూడా సమంతను హిందీ ప్రేక్షకులకు చేరువ చేసింది.

### బబ్లీ తమన్నా..

మిల్క్‌బ్యూటీ తమన్నా ఇండస్ట్రీలోకి వచ్చినప్పటి నుంచి 'హ్యాపీడేస్' ఎంజాయ్ చేస్తున్నది. వరుస సినిమాలతో బిజీబిజీగా గడిపిన తమన్నా జోరు ఇటీవల తగ్గిన మాట వాస్తవం. అయితే, తనకు వచ్చిన అవకాశాన్ని మాత్రం పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంటున్నది. ఇండియన్ బిగ్గెస్ట్ హిట్ 'బాహు బలి'లో అవంతిక పాత్రతో ఆల్ ఇండియా కథానాయికగా పేరు తెచ్చుకుంది. అయితే, బాహుబలి సక్సెస్‌ను బాలీవుడ్‌లో క్యాష్ చేసుకోలేకపోయింది. హిమ్మత్‌వాలా, హమ్‌శకల్ సినిమాలతో బాలీవుడ్‌లో తన అదృష్టాన్ని పరీక్షించుకుంది. అంతగా కలిసిరాకపోవడంతో మళ్లీ దక్షిణాదికే పరిమితమైంది. తాజాగా 'బబ్లీ బౌన్సర్' సినిమాతో హిందీ ప్రేక్షకులకు దగ్గరైంది. మరిన్ని అవకాశాలు కూడా ఆమె తలుపుతడుతున్నాయి.

### నయా జర్నీ

బాపు 'శ్రీరామరాజ్యం' తర్వాత నయనతార సినిమాలకు స్వస్తి చెబుతుందన్న వార్తలు జోరుగా ప్రచారమయ్యాయి. చిన్న గ్యాప్ తీసుకున్న నయన్.. మళ్లీ వరుస సినిమాలతో బిజీ అయింది. గుర్తుండిపోయే పాత్రలెన్నో చేసింది. ఇటీవల 'గాడ్‌ఫాదర్'లో చిరంజీవి చెల్లెలుగా ప్రేక్షకులను మెప్పించింది. సుదీర్ఘ కెరీర్‌లో అన్ని దక్షిణాది భాషల్లో నటించిన నయనతార హిందీవైపు కన్నెత్తి చూడలేదు. సినిమాల్లోకి వచ్చిన దాదాపు 19 ఏండ్ల తర్వాత బాలీవుడ్‌లో కొత్త జర్నీకి శ్రీకారం చుట్టింది నయన్. షారుక్ ఖాన్ నటిస్తున్న 'జవాన్' చిత్రంలో నయనతార నటిస్తున్నది. హిందీలో మొదటి సినిమాతోనే బాలీవుడ్ బాద్‌షాగా పేరున్న షారుక్‌తో స్క్రీన్ షేర్ చేసుకోవడం ఆనందంగా ఉందని అంటున్నది ఈ బ్యూటీ. ఇటీవలే సరోగసి ద్వారా కవల పిల్లలకు తల్లయిన నయనతార బాలీవుడ్‌లో కొత్త ప్రయాణాన్ని కొనసాగిస్తుందో, లేదో వేచిచూడాలి.

# బ్యాటరీ ఎక్కువసేపు రావాలా? అయితే మొబైల్‌కు ఈ కూలర్ వాడండి



చిన్నాపెద్దా తేడా లేకుండా అందరికీ హస్తభూషణంగా మారిపోయింది మొబైల్‌ఫోన్. చాటింగ్, గేమింగ్ అంటూ నిత్యం ఫోన్‌లోనే ఉంటున్నారు. అయితే ఎంత మంచి ఫోన్ అయినా.. నిరంతరం వాడటం వల్ల బ్యాటరీ సామర్థ్యం, పనితీరు తగ్గే అవకాశం లేకపోలేదు. కొన్ని ఫోన్ల బ్యాటరీలైతే కాసేపటికే వేడెక్కిపోతాయి. అలాంటి వాటిని కూల్ చేసి నిరంతరాయంగా పనిచేయించగలదు.. వన్‌ప్లస్ మొబైల్ కూలర్. ఈ కూలర్‌ను ఫోన్‌కు జతచేస్తే చాలు బ్యాటరీ వేడి కాకుండా చూస్తుంది. 18 వాట్స్ సామర్థ్యం గల ఈ చిట్టి కూలర్ క్షణాల్లో ఫోన్‌ను చల్లబరచడమే కాదు, బ్యాటరీ సామర్థ్యాన్ని పెంచుతుంది. ఈ మొబైల్ కూలర్ ఆన్‌లైన్ ధర రూ.3,299. మీ ఫోన్‌కూ దీన్ని జత చేయాలని అనుకుంటే oneplus.com చూడవచ్చు. చాలామంది స్మార్ట్ వాచీలు వాడుతున్నారు. ఇవి రకరకాల ఫీచర్స్‌తో ఆకట్టుకుంటున్నాయి. తాజాగా గూగుల్ సంస్థ ఓ సరికొత్త వాచ్‌ను రూపొందించింది. ఈ స్మార్ట్ యుగంలో ఏ సమాచారం కావాలన్నా వెంటనే గుర్తుకొచ్చేది గూగుల్. ఫోన్‌లో అందరికీ అందుబాటులో ఉండే గూగుల్ ఇప్పుడు వాచీలోకీ వచ్చేసింది. దీంట్లో మ్యూజిక్, మెయిల్, మ్యాప్, వ్యాలెట్ పేమెంట్స్‌తోపాటు హార్ట్‌బీట్, పల్స్ వంటి ఫీచర్స్‌ను కూడా జతచేసింది గూగుల్. అంతేకాదు దీంట్లో ఫిట్‌నెస్ బిట్స్, డైట్‌టిప్స్ కూడా అందుబాటులో ఉన్నాయి. వాయిస్ కమాండ్‌తో పనిచేసే ఈ స్మార్ట్ వాచీ ధర రూ. 28,850. పూర్తి వివరాలు store.google.com లో చూడవచ్చు. ఉదయం లేవగానే బ్రష్ చేసుకోవాలంటే చాలామందికి బద్ధకం. ఇక పిల్లలతో పళ్లు తోమించడం మహాకష్టం. అలాంటి ఇబ్బందేం లేకుండా.. చకచకా పళ్లు తోమేందుకు వచ్చేసింది ఓరల్ బి ఐజీరో8 టూత్‌బ్రష్. బ్యాటరీతో పనిచేసే ఈ బ్రష్ పళ్లను శుభ్రంగా తోమడంతోపాటు పళ్ల మధ్య ఇరుక్కున్న పదార్థాలను కూడా వదలగొడుతుంది. పళ్లు తెల్లగా మెరిసిపోయేందుకు, చిగుళ్లు ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడుతుంది. ఈ స్మార్ట్ బ్రష్‌ను ఫోన్‌కు అనుసంధానం చేసి దంతాల ఆరోగ్యాన్ని తెలుసుకోవచ్చు. ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్న ఈ బ్రష్ ధర రూ. 12,450. ప్రస్తుతం హెడ్‌ఫోన్స్ వాడకం పెరిగిపోయింది. బ్లూటూత్, ఇయర్‌పాడ్స్ అంటూ రకరకాల ఫీచర్స్‌తో కొత్తకొత్త హెడ్‌ఫోన్స్ వస్తున్నాయి. ప్రముఖ సాంకేతిక పరికరాల తయారీ సంస్థ సోని సరికొత్త హెడ్‌ఫోన్స్‌ను మార్కెట్లో విడుదల చేసింది. ఒక్కసారి చార్జ్ చేస్తే చాలు.. 30 గంటలకు పైగా పనిచేస్తాయి. గూగుల్, సిరి వాయిస్ అసిస్టెంట్స్‌తోనూ అనుసంధానం అవుతాయి. ఈ హెడ్‌ఫోన్స్‌ను సోనీ హెడ్‌ఫోన్స్ కనెక్ట్ యాప్‌తో లింక్ చేసి వాయిస్ కమాండ్ ద్వారా కూడా ఆపరేట్ చేయవచ్చు. ఆన్‌లైన్ ధర రూ. 34,990. వివరాలకు sony.co.in.



# గోస తీర్చే.. కీరదోస!

ఔషధ గుణాల కీరదోస.. కర్షకుల గోస తీరుస్తున్నది. ఆహార పంటగానే కాదు.. వాణిజ్య పంటగానూ విరివిగా సాగవుతున్నది. తక్కువ రోజుల్లోనే చేతికి వస్తూ.. రైతులను లాభాల బాట

పట్టిస్తున్నది. దీనికి మార్కెట్‌లో ఏడాదంతా గిరాకీ ఉంటున్నది. అదే సమయంలో మంచి ధర కూడా పలుకుతున్నది. ఒకప్పుడు వేసవికి ముందే కీరదోసను పండించేవారు. కానీ, ఇప్పుడు ఏడాదంతా సాగు చేస్తున్నారు. సంప్రదాయ పద్ధతిలో ఈ పంటను ఎక్కడైనా సాగు చేసుకోవచ్చు. అయితే, పాలీహౌజుల్లో పండిస్తే.. ఏడాదంతా మంచి దిగుబడి సాధించవచ్చు. అంతేకాకుండా, కాయలను ఆకర్షణీయమైన రంగు, నిర్దిష్ట ఆకారంలో పొందవచ్చు. దీనివల్ల మార్కెట్‌లో మంచి ధర సొంతం చేసుకోవచ్చు.



అనుకూలం : మురుగు నేలలు కాకుండా, అన్ని రకాల నేలల్లోనూ కీరదోసను సాగు చేసుకోవచ్చు. ఎర్ర గరప నేలలు అత్యంత అనుకూలం. ఉదజని సూచిక 5.5 నుంచి 6.5 శాతం ఉంటే దిగుబడి ఎక్కువగా వస్తుంది. పగటి, రాత్రి ఉష్ణోగ్రతలు 18 డిగ్రీల సెంటీగ్రేడ్ నుంచి 24 డిగ్రీల సెంటీగ్రేడ్ మధ్య ఉండే వాతావరణం అనుకూలంగా ఉంటుంది.

కీరదోసలో రకాలు : కీరదోసలో ప్రధానంగా మూడు రకాలు ఉంటాయి. వాణిజ్య సరళిలో సాగుకు ఈ మూడు రకాలూ అనుకూలమే. అయితే, పాలీహౌజ్‌లో సాగుకు 'పార్థినోకార్పిక్' రకాలు అత్యంత అనుకూలంగా ఉంటాయి. ఇందులోనూ సలిస్, అలామిర్, సన్‌కియాన్ వంటి రకాలకు మార్కెట్‌లో డిమాండ్ ఎక్కువగా ఉన్నది.

మడుల తయారీ : కీరదోస సాగు కోసం మొదటగా మడులను ఏర్పాటు చేసుకోవాలి. 90 సెం.మీ వెడల్పు, 40 సెం.మీ ఎత్తు ఉండేలా బెడ్లను తయారు చేసుకోవాలి. ఒక్కో బెడ్ మధ్య 50 సెం.మీ దూరం ఉండేలా చూసుకోవాలి. ఎకరానికి కిలో నుంచి కిలోన్నర దాకా విత్తనాలు అవసరం అవుతాయి. సాగుకోసం హరిత గృహాల్లో ప్లగ్ ట్రేలలో పెంచిన 30 రోజుల వయసు కలిగిన నారును ఎంచుకోవాలి.

మొక్కలు నాటడం : వరుసల మధ్య 75 సెం.మీ. వరుసలోని మొక్కల మధ్య 45 సెం.మీ. ఎడం ఉండేలా మల్చింగ్ షీట్‌పై వేరుతోపాటు మొక్కలను నాటుకోవాలి.

సాగు పద్ధతులు : పాలీహౌజుల్లో రెండు పద్ధతుల్లో కీరదోసను సాగు చేయవచ్చు. అందులో ఒకటి వర్టికల్ కార్డాన్ పద్ధతి, రెండోది కార్డాన్ పద్ధతి.

సస్యరక్షణ : కీరదోస సాగులో ప్రధానంగా పేనుబంక కనిపిస్తుంది. ఈ పురుగులు ఆశిస్తే.. ఆకులు ముడుచుకొని పోతాయి. ఆకుల మీద తేనెలాంటి పదార్థం విసర్జించడం వల్ల మసి ఏర్పడుతుంది. దీన్ని నివారించేందుకు లీటర్ నీటిలో 1 గ్రా. ఎసిఫేట్ లేదా 0.3 మి.లీ. ఇమిడాక్లోప్రిడ్ కలిపి పిచికారీ చేసుకోవాలి. అదేవిధంగా తామరపురుగు ఆశిస్తే.. ఇవి ఆకులపై రసాన్ని పీల్చి ఆకుల ఆకారాన్ని మార్చేస్తాయి. దీని నివారణకు లీటర్ నీటిలో 0.3 మి.లీ. స్పైనోసాడ్ కలిపి పిచికారీ చేసుకోవాలి. కొన్నిచోట్ల ఎర్రనల్లి పురుగులు ఆశించి, ఆకుల రసాన్ని పీలుస్తాయి. దీనివల్ల ఆకులు పాలిపోతాయి. ఆకుల అడుగు భాగాన ఎర్రటి బూజుతో



నిండిన పురుగుల గుంపులను నివారించేందుకు.. లీటర్ నీటిలో 3 మి.లీ. డైకోఫాల్ కలిపి పిచికారీ చేయాలి. వారం వ్యవధిలో లీటర్ నీటికి 1 మి.లీ. ప్రొపర్గైట్ కలిపి పిచికారీ చేసుకోవాలి.

తెగుళ్లు : కీరదోస తోటల్లో ఎక్కువగా సెర్కొస్పోరా ఆకుమచ్చ తెగుళ్లు వస్తాయి. దీనివల్ల ఆకుల మీద చిన్న గుండ్రని మచ్చలు ఏర్పడతాయి. దీని నివారణకు లీటర్ నీటికి 2.5 గ్రా. మాంకోజెబ్ లేదా 2 మి.లీ. హెక్సాకొనజోల్ కలిపి పిచికారీ చేయాలి. బూజిద తెగులు సోకడం వల్ల ఆకుల అడుగు భాగాన బూడిద రంగు మచ్చలు ఏర్పడతాయి. అవి క్రమేణా ఆకుల పైభాగానికి చేరుతాయి. తర్వాత ఆకులు ఎండిపోతాయి. దీనిని నివారించేందుకు లీటర్ నీటిలో 2.5 గ్రా. మాంకోజెబ్ లేదా 2 గ్రా. మెటలాక్సిల్ కలిపి పిచికారీ చేయాలి. వెర్రి తెగులు వల్ల ఆకులు ముడుచుకుని వంకరలు తిరుగుతాయి. తీగలు కురుచగా గిడసబారి, మొక్కల ఎదుగుదల లోపిస్తుంది. ఈ తెగులు సోకిన మొక్కల్లో పూత, కాయ ఏర్పడదు. దీన్ని నివారించేందుకు లీటర్ నీటిలో 2 మి.లీ. ట్రైజోఫాస్ లేదా 2 మి.లీ. మెటాసిస్టాక్స్ కలిపి పిచికారీ చేయాలి.

దిగుబడి : మొక్కలు నాటిన 45 నుంచి 65 రోజుల్లో పంట కోతకు వస్తుంది. లేత ఆకుపచ్చగా ఉన్న కాయలను మాత్రమే కోయాలి. ఊర బెట్టడానికి వాడే కీరదోసలను 5 సెం.మీ కన్నా తక్కువ పొడవు ఉన్నప్పుడే కోసుకోవాలి. ముక్కలకు వాడే కీరదోస 4 సెం.మీ. కన్నా తక్కువ పొడవు ఉండేలా చూసుకోవాలి. ఒక మొక్కకు సరాసరి 8 కిలోల దిగుబడి వస్తుంది. ఇలా పాలీహౌజ్‌లో హైబ్రీడ్ రకాలను సాగు చేస్తూ ఎకరానికి 30 టన్నుల దిగుబడి పొందవచ్చు.

వర్టికల్ కార్డాన్ పద్ధతి : ఈ పద్ధతిలో ప్రతి బెడ్‌పైనా రెండు వరుసల్లో మొక్కలు పెంచాలి. మొక్కలు నిటారుగా మడిపైన 10 అడుగుల ఎత్తులో సమాంతరంగా కట్టిన తీగ వరకూ పెరగనివ్వాలి. తీగకు తాకిన వెంటనే మొక్క తల భాగాన్ని తుంచేయాలి.


కార్డాన్ పద్ధతి : ఈ పద్ధతిలో ఎదిగే మొక్కల కొనభాగం తీగను తాకి.. 1-2 ఆకులు వచ్చిన తర్వాత కొనభాగాన్ని తుంచేయాలి. దానికింద నుంచి వచ్చిన రెండు పక్క కొమ్మలను కిందికి పాకించాలి. ఈ పద్ధతుల్లో సాగు చేయడం వల్ల దిగుబడులు పెరుగుతాయి.

డ్రిప్ పైపులు : కీరదోస సాగులో నీటి యాజమాన్యాన్ని తప్పకుండా పాటించాలి. ఇందుకోసం 16 ఎం.ఎం వ్యాసం ఉండి, ప్రతి 45 సెం.మీ వద్ద గంటకు రెండు నుంచి నాలుగు లీటర్ల దాకా నీటి చుక్కలను విడుదల చేసే ఇన్‌లైన్ డ్రిప్ పైపులను ఎంచుకోవాలి. వీటిని మడి మధ్యభాగంలో పరుచుకోవాలి. 1.2 మీ వెడల్పు, 35 నుంచి 100 మైక్రాన్ల మందం ఉన్న పాలిథీన్ మల్చింగ్ షీట్లను మడులపై కప్పాలి. మల్చింగ్ షీట్‌పై 75%**%45 సెం.మీ ఎడంలో 5 సెం.మీ వ్యాసంలో రంధ్రాలు చేయాలి.



## కోళ్లలో.. ఫౌల్ టైఫాయిడ్

పెరటి కోళ్లతోపాటు ఫారం కోళ్లలోనూ అధిక మరణాలు కలిగించే వ్యాధి.. ఫౌల్ టైఫాయిడ్. సాల్మొనెల్లా గాలిసేరియం అనే బ్యాక్టీరియా ద్వారా ఇది వ్యాపిస్తుంది. వ్యాధి సోకి చనిపోయిన



కోళ్లలో 3 నెలల వరకు బ్యాక్టీరియా జీవించే ఉంటుంది. నీళ్లు, దాణాతోపాటు దాణా పాత్రలు కలుషితం కావడం వల్ల ఈ వ్యాధి ప్రబలుతుంది. వ్యాధికి గురైన కోళ్లు, చనిపోయిన పిల్లలు, ఈగల ద్వారా ఒకదాని నుంచి మరో దానికి వ్యాప్తి చెందుతుంది. పెద్ద పక్షుల్లో లక్షణాలు కనిపించకపోయినప్పటికీ, వ్యాధి వ్యాప్తికి కారణం అవుతాయి. పక్షుల శరీరంలోకి చేరిన బ్యాక్టీరియా.. 'ఎండోటాక్సిన్' అనే విషపదార్థాన్ని విడుదల చేస్తుంది. ఇది ఎర్రరక్తకణాల మీద ప్రభావం చూపుతుంది. ఫలితంగా కోళ్లలో రక్తహీనత వచ్చి, వాటి బరువు తగ్గుతుంది. గుడ్ల ఉత్పత్తి పైనా ప్రభావం పడుతుంది.

లక్షణాలు : పక్షుల్లో ఈ వ్యాధి తీవ్రత దశలవారీగా ఉంటుంది. కొన్ని పక్షులు ఎలాంటి లక్షణాలు లేకుండానే చనిపోతుంటాయి. ఎక్కువగా 'పుల్లోరం' లక్షణాలు కనిపిస్తాయి. వ్యాధికి గురైన కోళ్లు బక్క చిక్కిపోతాయి. ఈకలు రాలిపోతాయి. చనిపోయిన కోళ్ల కాలేయం, గుండె కండరాలలో నెక్రోసిస్ (ఎముకలు, శరీర భాగాలు చచ్చుబడి పోవడం) లక్షణాలు గమనించవచ్చు. గుండె చుట్టూ ఫైబ్రిన్ పొర అతుక్కుని ఉంటుంది.

చికిత్స : వ్యాధికి గురైన కోళ్లకు యాంటీ బయాటిక్ సెన్సిటివిటీ పరీక్ష చేసి.. దానికి సరిపోయే యాంటీ బయాటిక్ ఔషధాన్ని ఇవ్వాల్సి ఉంటుంది. 'పుల్లోరం' వ్యాధికి ఉపయోగించే ఔషధాలను కూడా ఉపయోగించవచ్చు.



## రొయ్యల పెంపకంతో అధిక ఆదాయం..

ఏ రొయ్యలను చాలామంది ఇష్టంగా తింటూంటారు. రొయ్యలతో కూర వండుకోవడమే కాకుండా ఫ్రై, బిర్యానీ.. ఇలా చాలా వంటకాలు తయారు చేస్తారు. చాలా రుచిగా ఉండటమే కాకుండా ఆరోగ్యాన్నిస్తాయి. రొయ్యల పెంపకంతో అధిక ఆదాయం సంపాదించవచ్చునంటున్నారు నిపుణులు. చాలా ప్రాంతాల్లో కృత్రిమ చెరువులు తవ్వి రొయ్యలను పెంచుతూ లాభాలను గడిస్తున్నారు. ఈ నేపథ్యంలో రొయ్యల పెంపకం ఎలా చేపట్టాలి..? అధిక ఆదాయం రావాలంటే ఏం చేయాలి..? అనే విషయాలను తెలుసుకోవడం చాలా ముఖ్యం.

### చెరువుల నాణ్యత

రొయ్యల పెంపకంలో చెరువుల నాణ్యత చాలా ప్రాధాన్యం ఉంటుంది. చెరువు మురుగునీరు, ఇన్లెట్‌తో ఉండాలి. పెంచుకోవాలనుకున్న రొయ్యలు నాణ్యత ఉండేలా చూసుకోవాలి. రొయ్యలు తినడానికి ఆల్గే, క్రిమి లార్వా అందిస్తుండాలి. కొత్తగా తవ్విన చెరువులతో తొలి సంవత్సరం అధిక ఆదాయం రాదు. అంతమాత్రానా నిరుత్సాహానికి గురవ్వొద్దు. చెరువు నీళ్లు రసాయనాలు, హానికరమైన బ్యాక్టీరియా లేకుండా చూసుకోవాలి. చెరువులో చేపలు, ఇతర ఉభయచరాలు లేకుండా జాగ్రత్తపడాలి. నీటి పీహెచ్ బ్యాలెన్స్ 10 కంటే తక్కువగా ఉండేలా గమనించాలి. నీటిలో రోజంతా నడిచేలా ఎరేటర్ జోడించాలి.

### ఈ ఆహారాలు ఇవ్వాలి..

రోజుకు రెండుసార్లు రొయ్యలకు తిండి వేయాలి. 38 శాతం ప్రొటీన్ కలిగిన గుళికలు, ఆల్గే, క్రిమి లార్వా పాచిని రొయ్యలు తింటాయి. ఆహారం ఎంత ఎక్కువగా వేస్తే అంత బాగా రొయ్యలు వృద్ధిచెందుతాయి. చెరువు నీటిని ఎప్పటికప్పుడు మారుస్తుండాలి.

### రొయ్యల రకాలు..

ప్రస్తుతం 300 జాతుల రొయ్యలు మార్కెట్లో ఉన్నాయి. పింక్, తెలుపు, గోధుమ, ఎరుపు రంగులుగా వీటిని వర్గీకరించారు. గులాబీ రంగుల జాతిని సీ ఫుడ్ కౌంటర్ వెనుక చూస్తారు. పచ్చిగా ఉన్నప్పుడు గులాబీ రంగులో ఉంటాయి. గులాబీ రంగులో ఎక్కువ రుచి ఉంటుంది. వాటిల్లో ఎక్కువ అయోడిన్ ఉంటుంది.